18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
గురువారం 3 ఏప్రిల్ 2025 పేజీలు : 13


సమాజం సిగ్గుపడేలా...

# విదేశీ యువతిపై అత్యాచారం

- యువతికి వైద్య పరీక్షల అనంతరం క్షేమంగా బంధువులకు అప్పగింత
- నిందితుడిని అరెస్టు చేసిన పహాడీ షరీఫ్ పోలీసులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): మన దేశ సాంస్కృతి, సంప్రదాయాలను విదేశీయులు గొప్పగా చెప్పు కుంటారు. కానీ కొంతమంది కామాంధులు మన దేశ గౌరవాన్ని మట్టి కలుపుతూ, చీడపురుగుల, సభ్య సమాజం సిగ్గుపడేలా, వ్యవ హరిస్తున్నారు. దేశ సందర్శనకు హైద రాబాద్ వచ్చిన యువతిని ఓ కామాంధుడు నగరం చూపి స్తానని నమ్మ బలికి హత్య చారం చేశాడు. మిగతా 2లో

ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన

# సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం...

- వికారాబాద్‌లో లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యా న్ని పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.బుధవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో పాత గంజిలోని చౌక ధర దుకాణం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 10 లక్షల మంది లబ్ధిదారులకు ప్రజా పంపిణీ పథకంలో భాగంగా చౌక ధరల దుకాణాలు ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మిగతా 3లో

## మట్టిలో మెరిసిన మాణిక్యం కృత్తిక...

- గ్రూపు 1 పరీక్షల్లో 5వ ర్యాంకు
- అభినందించిన మాజీ మంత్రితో పాటు పలువురు

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 02):మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన సిద్దాల లావణ్య బీరప్పల కుమార్తె కృత్తిక గ్రూపు 1 పరీక్షలు ఐదవ ర్యాంకు సాధించి తన ప్రతిభను నిరూపించుకుందని రాష్ట్ర మాజీమంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మిగతా 2లో



# విద్యుత్ నిబంధనలకు పాతర ఇటుక వ్యాపారులకు జాతర

- అనుమతులు లేని ఇటుక బట్టీల నిర్వహణ
- కుల్కచర్లలో అడుగడుగున నిబంధనల ఉల్లంఘన
- అక్రమ విద్యుత్ వినియోగానికి పాల్పడుతున్న అక్రమార్కులపై నామమాత్రపు చర్యలతో సరి
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు
- లక్షల్లో యూనిట్ల విద్యుత్ వృధా అవుతున్న విద్యుత్ విజిలెన్స్, దృష్టి సారించేనా...
- విజిలెన్స్ అధికారులు స్పందించి ప్రజా ఆదాయాన్ని కాపాడాలని వేడుకోలు



అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్న ఇటుక బట్టీల నిర్వహకులు.

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):** కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాలలో ఇటుకబట్టీల అక్రమ వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా సాగుతోంది.. అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇటుక వ్యాపారులకు మంచి లాభాలు కలిసివస్తోంది.. వివిధ శాఖల అనుమతితో బట్టీలను నిర్వహించాల్సిన ఉండగా. కుల్కచర్ల మండల పరిధిలోని పలువురు వ్యాపారులు ఆ నిబంధనలను గాలికొదిలేశారు. యధేచ్చగా ప్రభుత్వ భూముల్లోనే ఇటుకబట్టీలు నిర్వహించడమే కాకుండా విద్యుత్ శాఖ నిబంధనలను తుంగలో తొక్కిస్తున్నారు.

★"విద్యుత్తు" నిబంధనలకు నిప్పు......

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునేందుకు నిరంతరంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా చేస్తుంది. మరోపక్క గృహ జ్యోతి పథకం కింద గ్రామాలలో ప్రతి నిరుపేద ఇంటికి ఉచిత కరెంటు అందించాలన్న సంకల్పంతో విద్యుత్ సరఫరా చేస్తుంది. కానీ కొందరు ఇటుక బట్టీల వ్యాపారులు అధికారుల కనుసన్నల్లోనే యదేచ్ఛగా ఉచిత విద్యుత్ దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇటుకబట్టీల వ్యాపారం చేసే యజమానులు విద్యుత్ శాఖ నుంచి ప్రత్యేక అనుమతులు పొందిన తర్వాతనే కరెంటు వాడుకోవాల్సి ఉంటుంది. అలా కాకుండా స్థానికంగా విధులు నిర్వహించే విద్యుత్ శాఖ సిబ్బంది, లైన్ మెన్లు, సీనియర్ లైన్మెన్లు, జూనియర్ లైన్మెన్లు, ఎలక్ట్రీషన్ ఏఈ తో సహా మాముళ్లతో ఎరవేస్తూ ఉచిత విద్యుత్ దుర్వినియోగానికి పాల్పడుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. దీంతో విద్యుత్ శాఖ కూడా లక్షల రూపాయల ఆదాయాన్ని కోల్పోవాల్సి వస్తుంది. కుల్కచర్ల మండలంలో క్షేత్ర అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో అక్రమంగా విద్యుత్ వాడకానికి అడ్డూఅదుపే లేకుండా పోతుందన్న విమర్శలు వెలువడుతున్నాయి. మిగతా 3లో

# బడుగు బలహీనవర్గాలు సర్వాయి పాపన్న గౌడ్

- పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- కలెక్టరేట్‌లో ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): బడుగు బలహీనవర్గాలు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహుజన రాజ్యాన్ని స్థాపించిన మొట్ట మొదటి మహా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. మిగతా 3లో

# నేడు కడ్తాల మండలంలో మాజీ మంత్రి హరీష్ రావు పర్యటన

★ప్రజలు, పార్టీశ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలి : కడ్తాల్ మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02):కడ్తాల మండల కేంద్రంతో పాటు మండలంలోని బోయిన్‌గుట్టతాండలో గురువారం నిర్వహించే వివిధ కార్యక్రమాలకు రాష్ట్ర మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు కడ్తాల్ మాజీ జడ్పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్‌నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా చరికొండ గ్రామపంచాయతీ పరిధిలోని బోయిన గుట్ట తండాలో జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సంత్ సేవాలాల్ మహరాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని, మాజీ మంత్రితో పాటు ఈ కార్యక్రమానికి కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా హాజరవుతున్నట్లు దశరథ్‌నాయక్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి నియోజకవర్గంలోని ఏడు మండలాల నుంచి బిఆర్‌ఎస్ నాయకులు, అభిమానులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అన్ని గ్రామాల ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని దశరథ్‌నాయక్ కోరారు. ఈ మేరకు బుధవారం హరీష్‌రావు హాజరయ్యే కార్యక్రమ ఏర్పాట్లను స్థానిక నాయకులతో కలిసి మాజీ జడ్పిటిసి పరిశీలించారు.

## తెలంగాణ క్యాబినెట్‌లో లంబాడీలకు స్థాన కల్పించాలి

– బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండలాధ్యక్షులు విజయ్‌కుమార్‌నాయక్



మాడ్గుల, మేజర్‌న్యూస్ )ఏప్రిల్ 02):తెలంగాణ రాష్ట్రంలో గిరిజన లంబాడీల ఆస్తిత్వం, ఆత్మగౌరవంతో ముఖ్యమంత్రి చెలగాటం ఆడుతున్నారని సేవాలాల్ బంజారా సంఘం మాడ్గుల మండల అధ్యక్షులు జర్పుల విజయ్‌కుమార్ నాయక్ ఆరోపించారు. రాష్ట్ర మంత్రివర్గంలో నాలుగు శాతం ఉన్న రెడ్డి సామాజికవర్గానికి అన్ని పదవులు కేటాయించి 10 శాతం ఉన్న గిరిజన ఎమ్మెల్యేల పట్ల వివక్ష చూపుతున్నట్లు ఆయన విమర్శించారు. ఈ మేరకు రాష్ట్ర క్యాబినెట్లో లంబాడి శాసనసభ్యులకు చోటు కల్పించాలని డిమాండ్ చేస్తున్న తనతో పాటు సేవాలాల్ బంజారా సంఘం నేత రాజునాయక్‌లను బుధవారం మాడ్గుల పోలీసులు ముందస్తు అరెస్ట్‌చేసినట్లు తెలిపారు. ఉద్యమాలు, తిరుగుబాటు గిరిజన బిడ్డలకు కొత్త కాదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర క్యాబినెట్లో గిరిజన ఎమ్మెల్యేలకు స్థానం కల్పించకుంటే రాబోయే స్థానిక సంస్థల్లో ఎన్నికలలో లంబాడీలంతా తమ తడాఖా చూపుతారన్నారు.క్యాబినెట్లో గిరిజన ఎమ్మెల్యేలకు స్థానం కల్పించకపోతే సేవాలాల్ బంజారా సంఘం ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టడంతో పాటు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని విజయ్‌కుమార్ నాయక్ ఉద్ఘాటించారు. ఈమేరకు మాడ్గుల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసిన వివరాలను ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం సద్వినియోగం చేసుకోండి

మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):జల్ పల్లి పురపాలక ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం సద్వినియోగం చేసుకోవాలని జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జల్ పల్లి పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు స్వయం ఉపాధి పొందేందుకు రాజీవ్ యువ వికాసం పథకం కింద మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈనెల 14 వరకు ఈ అవకాశం ఉంటుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓబీసీ, ఈ బీసీ యువత రాజీవ్ యువ వికాస్ పథకానికి సంబంధించి మున్సిపల్ కార్యాలయంలో, ప్రజా పాలన సేవా కేంద్రాలలో లేదా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10:గంటల నుంచి సాయంత్రం 5:గంటల వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కమిషనర్ సూచించారు. ఈ అవకాశాన్ని జల్ పల్లి మున్సిపాలిటీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బియ్యం తూకంలో అవకతవకలను అరికట్టాలి

గ్రామస్తులు,ఆర్డీఓ తహసిల్దార్‌లకు వినతి



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో బియ్యం తూకంలో అవకతవకలను అరికట్టాలని గ్రామస్తులు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దార్ గోపాల్ కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని జైత్వారం ప్రజా పంపిణీ దుకాణం నంబర్ (1537012)లో తూకంలో అవకతవకలు జరుగుతున్నాయని, ప్రతి లబ్ధిదారుడికి 500 గ్రాముల 550 గ్రాముల వరకు వ్యత్యాసం వస్తుందని తెలిపారు. ప్రైవేటు టెక్నీషియన్ ద్వారా కాంట ఏర్పాటు చేయడం జరిగిందని, దీనితో ప్రతినెలా రెండు నుంచి క్వింటాల బియ్యం వరకు అవినీతి జరుగుతుందని తాహసిల్దార్ కు వివరించారు. వెంటనే రేషన్ డీలర్ పై చర్యలు తీసుకోవాలని తాహసిల్దార్ ను కోరారు. వెంటనే ప్రజా పంపిణీ దుకాణమును సందర్శించి తూకములో పొరపాటును తెలుసుకుంటామని ఎమ్మార్వో హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో ఒర్సు వెంకటేష్, కుమ్మరి నరసింహ, చల్ల జైపాల్ రెడ్డి ,నవీన్, మహేందర్, పాండు, అంజయ్య, కార్తీక్, రేవంత్, సిహెచ్ విజయేందర్ రెడ్డి, ఏ చంద్రారెడ్డి, ఎస్ మహేందర్, డి యాదగిరి, జే దర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## గుట్టంపల్లిలో జిల్లేడు గ్రామములలో సన్న బియ్యం పంపిణీ చేసిన డీలర్లు



జిల్లేడు చౌదరి గూడెం. మేజర్ న్యూస్. ( ఏప్రిల్ 2): మండల పరిధిలోని గుట్టం పల్లి, జిల్లేడు గ్రామాలలో బుధవారం నాడు మధ్యాహ్నం సన్న బియ్యం పంపిణీ చేసిన డీలర్లు. గుట్టం పల్లి లో నీ డీలరు బండి లక్ష్మీనారాయణ రేషన్ షాపు లో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామములోని లబ్ధిదారులు సుందు చెన్నయ్య. ఫ్లంబర్ నర్సింహులు. ప్రవీణ్. కావలి బుచ్చయ్య. అయ్యబావి శ్రీనివాస్. పెంటయ్య. చాకలి నర్సమ్మ. ఈడిగ కృష్ణయ్య. ఉపరి శోబమ్మ. జిల్లేడు గ్రామానికి చెందిన లబ్ధిదారులు మాసులా సత్యాయ్. ఎల్లేస్వర్. ఎంగన్నల్ల. బాలయ్య. మహిళా లు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిలో మెరిసిన మాణిక్యం కృత్తిక...



*మొదటిపేజీ తరువాయి...* ఈ సందర్భంగా ఆమెను గౌరవిస్తూ శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... మట్టిలో మెరిసిన మాణిక్యం లాంటి కృత్తిక కష్టానికి లభించే ఫలితానికి ప్రతీకని ఆమె భవిష్యత్తులో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన పలువురు నాయకులు ప్రముఖులు పాల్గొని కృత్తికను అభినందించారు. ఎంఎంసీ బి ఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు భూపాల్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, మహిళలు కార్యకర్తలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజం సిగ్గుపడేలా...

# విదేశీ యువతిపై అత్యాచారం

*మొదటిపేజీ తరువాయి...* అత్యాచారం చేసిన నిందితుడు మోహమ్మద్ అస్లాం ను పహాడీ షరీఫ్ పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి జర్మనీకి చెందిన యువతి తన స్నేహితుడు మిలన్ తో కలిసి హైదరాబాద్ మీర్ పేట్ ప్రాంతంలో నివసిస్తున్న శరత్ చంద్ర ఇంటికి వచ్చి ఉంటున్నారు. హైదరాబాద్ లోని పలు ప్రదేశాలు సందర్శించి, సోమవారం మరికొన్ని ప్రదేశాలు సందర్శన నిమిత్తం మిలన్ తో కలిసి మందమల్లమ్మ చౌరస్తా వద్ద నిలబడ్డారు. అయితే విదేశీ అమ్మాయి కావడంతో మోహమ్మద్ అస్లాం అనే వ్యక్తి హాయ్ అని చేయి చూపిస్తూ పలకరించి, నమ్మకంతో కారులో ఎక్కించుకొని ఓల్డ్ సిటీ నగరాన్ని చూపించి, నమ్మకంతో ఉన్నాడు. అదే నమ్మకం విదేశీ యువతికి శాపంగా మారింది. సిటీ మొత్తం చూపించిన అనంతరం, పహాడీ షరీఫ్, మామిడిపల్లి గుట్టల్లో నిర్మానుష ప్రాంతానికి జర్మనీ యువతిని తీసుకెళ్లి, కత్తితో బెదిరించి అత్యాచారం చేశాడు. మంగళవారం నిందితుడిని పహాడీ షరీఫ్ పోలీసులు పట్టుకొని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈ సందర్భంగా రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ప్రజలకు పలు సూచనలు చేశారు. మన దేశ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని ప్రజలను కోరారు. దేశ, విదేశీ లను గౌరవించాలని, అది మన బాధ్యత అని అన్నారు. ఇలాంటి అత్యాచారాలకు పాల్పడితే కఠిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని సూచించారు.

## డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారులకు అప్పగించాలి

- మండల తహసీల్దార్ కార్యాలయం ముందు లబ్దిదారుల ఆందోళన
- అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత
- మద్దతు తెలిపిన సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02) : మండలంలోని లింగంపల్లి గేట్ వద్ద నిర్మించిన 96 డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే తమకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ లబ్దిదారులు బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. వీరి ఆందోళనకు సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి లబ్దిదారులను ఎంపిక చేసి ఇప్పటి వరకు పట్టాలిచ్చి పంపిణీ చేయకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. డబుల్ బెడ్ రూం ఇండ్లు లబ్దిదారులకు పంపిణీ చేయకపోవడం వలన శిథిలావస్థకు చేరుతున్నాయన్నారు. మంచినీటి సదుపాయం , విద్యుత్ సౌకర్యం, తదితర మౌళిక వసతులు కల్పించి లబ్దిదారులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల లబ్దిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. సానుకూలంగా స్పందించిన తహసీల్దార్ త్వరలోనే లబ్దిదారులకు ఇండ్లను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మార బుగ్గరాములు, మండల కమిటీ సభ్యులు పల్లాటి జగన్, నోముల, మంచాల, లింగంపల్లి గ్రామాలకు చెందిన లబ్దిదారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# ఎస్సీ,ఎస్టీ కేసులో నింధితునికి జీవిత ఖైదు...

● జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏఫ్రిల్ 02): 2017 సంవత్సరంలో కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎస్సీ,ఎస్టీ నేరంలో నింధితునికి జీవిత ఖైదు మరియు రూ. 15,000 జరిమానా విధిస్తూ స్పెషల్ సెషన్స్ (ఎస్‌సి/ఎస్‌టి కోర్ట్) జడ్జ్ ఎం. భవానీ బుధవారం తీర్పు ప్రకటించారని జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి తెలిపారు.కేసు వివరాలు ఈ విధంగా ఉన్నాయి 2017మార్చి 30వ తేదిన ఉదయం 06.00 గంటల సమయంలో కోట్‌పల్లి గ్రామంలోని కత్వ క్రింది ప్రాంతంలో గుర్తు తెలియని మహిళా శవం ఉందని తెలుసుకొని ఫిర్యాదుదారుడు దొరటి నర్సయ్య ( కోట్‌పల్లి గ్రామం) గ్రామస్థులతో కలిసి అక్కడికి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆ శవాన్ని తన తమ్ముడి భార్య ఆడవమ్మగా గుర్తించి, వెంటనే పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకుని, ఈ కేసును హత్య (యు/సెక్షన్ 302 ఐపిసి) మరియు ఎస్‌సి/ఎస్‌టి (సెక్షన్ 3(2)(వి)ఆఫ్ ఎస్సీ/ఎస్టీ యాక్ట్ 2015) సెక్షన్ల కింద మార్పు చేసి , అప్పటి వికారాబాద్ డీఎస్పీ శిరీష రాఘువేందర్ గారు దర్యాప్తు నిర్వహించి, నిందితుడు ఎర్రగొల్ల మహేశ్ (తండ్రి: యాదయ్య, లింగంపల్లి గ్రామం, కోట్‌పల్లి మండలం) హత్యకు పాల్పడ్డాడని నిర్ధారించి అతన్ని అరెస్ట్ చేశారు.అనంతరం కోర్టులో అప్పటి వికారాబాద్ డీఎస్పీ శిరీష రాఘువేందర్ గారు దర్యాప్తు పత్రాలు సమర్పించగా, వాదోపవాదనలు విన్న స్పెషల్ సెషన్స్ (ఎస్‌సి/ఎస్‌టి కోర్ట్) జడ్జ్ ఎం. భవానీ నిందితుడికి జీవిత ఖైదు మరియు రూ. 15,000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా స్పెషల్ పీపీ ఎస్.ప్రతాప్ రెడ్డి,జి.భద్రాద్రిలు ఇన్వెస్టిగేషన్ అధికారులు అప్పటి వికారాబాద్ డీఎస్పీ శిరీష రాఘువేందర్, అప్పటి ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, ప్రస్తుత ఐఓ(వికారాబాద్ డీఎస్పీ) ఎన్. శ్రీనివాస్ రెడ్డి, కేసు బ్రీఫింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, సిడిఓ మహేశ్వర్ రెడ్డి పనిచేయడం జరిగిందని,ఇట్టి అధికారులకు ఎస్పీ నారాయణ రెడ్డి అభినందించారు.

# ఎస్సీ,ఎస్టీ కేసులో నింధితునికి జీవిత ఖైదు...

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితోనే అభివృద్ధి సాధ్యం

● సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేంధర్ ముదిరాజ్

పూడుర్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గంగుపల్లి గ్రామంలో స్థానిక నాయకులతో కలిసి 5 లక్షల ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్ నిధులు, 5 లక్షల ఎస్సీ సబ్- ప్లాన్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం,ప్రజాపాలన లక్ష్యంగా సేమ్ రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. గ్యారెంటీల అమలు కొరకు ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని అన్నారు.



ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితోనే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జనరల్ సెక్రెటరీ శ్రీనివాస్, నాయకులు అజీమ్ పటేల్, గోవర్ధన్, వెంకటేష్, ఆంజనేయు లు, బీరయ్య, రమేష్, రాజు, దయాకర్, సత్యం, రాములు గ్రామ పెద్దలు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న దళిత బంధు నిధులను వెంటనే రిలీజ్ చెయ్యాలి



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 02): వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న దళిత బంధు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ పార్టీ దోమ మండల సోషల్ మీడియా కన్వీనర్ బొంపల్లి వెంకటేష్ అన్నాడు రాష్ట్ర వ్యాప్తగా గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన దళిత బంధు పథకంలో భాగంగా ఎంపికైన లబ్ధిదారు లకు పెండింగ్‌లో ఉన్న నిధులను వెంటనే రిలీజ్ చేసి దళితులను ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాడూ అంబేద్కర్ భరోసా పేరు మార్చిన ప్రతి దళిత కుటుంబానికి 12 లక్షలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికే స్పందించి దళిత బందు రెండో విడత విడుదల చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుకున్నారు. ఈ ప్రభుత్వంలో భాగమైన స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఉండి కూడా దళితుల అభివృద్ధి కొరకు మాట్లాడకపోవడం బాధాకరం అని వాపోయాడు బిఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ బొంపల్లి వెంకటేష్ ఒక ప్రకటన తెలిపారు.

## బడుగు బలహీనవర్గాలు సర్వాయి పాపన్న గౌడ్

మొదటిపేజీ తరువాయి... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సాధారణ కుటుంబంలో జన్మించి పశువుల కాపరిగా, గీతా కార్మికుడిగా తన ప్రస్థానంలో భాగంగా అణచివేత, వివక్షకు వ్యతిరేకంగా పోరాటం సలిపిన మహాయోధుడని అన్నారు. ఎటువంటి అండదండలు లేకుండా బడుగు కులాలను ఏకం చేసి భూస్వాములు, మొగల్ లు శిస్తుల రూపంలో పన్నుల వసూల్ల పేరుతో ప్రజలను పీడిస్తున్న క్రమంలో వారికి అండగా నిలిచి పోరాటం చేశారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, డిబీసీడిఓకె ఉపేందర్, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి అధికారులు మల్లేశం, కమలాకర్ రెడ్డి, డిపిఓ జయసుధ, డిఎంహెచ్ వెంకటరమణ, మిషన్ భగీరథ ఇఇ చల్మారెడ్డి, జిల్లా ఏబీసీడిఓ భీమరాజు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్నగౌడ్ సేవలు చిరస్మరణీయం

● జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, నాయకులు

బొంరాస్‌పేట్, ఏప్రిల్ 2 (మేజర్‌న్యూస్): సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సేవలు చిరస్మరణీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం బొంరాస్‌పేట్ మండలంలోని తుంకిమెట్లలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల అభ్యున్నతి కోసం రిజర్వేషన్‌లకు ఆమోదం తెలిపితే ప్రతిపక్షాలు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. బీసీలకు రాజకీయ, ఆర్థిక, విద్య పరంగా సముచిత స్థానం కల్పించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, గౌడ సంఘం మండల నాయకులు నర్సిములుగౌడ్, వెంకట్రాములుగౌడ్, వెంకటయ్యగౌడ్, శేఖర్‌గౌడ్, భీమయ్యగౌడ్, బాల్‌రాజ్‌గౌడ్, సూర్యప్రకాశ్‌గౌడ్, శ్యామలయ్యగౌడ్, రాంచంద్రారెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## షామీర్పేట్ బస్టాప్‌లో విషాదం

● ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలు మృతి



షామీర్పేట్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):
షామీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం జరిగింది. కరీంనగర్ వెళ్తున్న ఆర్టీసీ బస్సు, షామీర్పేట్ బస్టాండ్ వద్ద బస్సు ఎక్కేందుకు ప్రయత్నిస్తున్న వృద్ధురాలు చీరబోయిన శివమ్మ (70), సిద్దిపేట జిల్లా ములుగు మండలంలోని లక్ష్మక్కపల్లి గ్రామ వాసిని, ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సు ముందు టైరు ఆమెపై నుంచి దూసుకుపోవడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.సమాచారం అందుకున్న షామీర్పేట్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునేందుకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తు న్నారు.ఈ ఘటన స్థానికుల్లో తీవ్ర ఆవేదన రేపింది. ప్రయాణికుల భద్రతకు కఠిన చర్యలు తీసుకోవాలని, బస్టాండ్ల వద్ద అదనపు భద్రతా చర్యలు అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యుత్ నిబంధనలకు పాతర ఇటుక వ్యాపారులకు జాతర



మొదటిపేజీ తరువాయి...
కొంత మంది రైతులు ఇటుక బట్టీల వ్యాపారానికి సాగుభూములను లీజుకు ఇవ్వడంతో వ్యవసాయ మోటార్ల నుంచే ఇటుక బట్టీలకు విద్యుత్ సరఫరా చేస్తున్నారు. మరోపక్క ఇటుక తయారు చేసేందుకు అవసరమయ్యే లేబర్ గూడాలకు సైతం వెలుతురు రూపంలో గృహ జ్యోతి పథకాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. ఇటుక బట్టి సీజన్ పోయేసరికి సుమారు లక్ష యూనిట్లు దుర్వినియోగం అవుతున్నట్లు అభిప్రాయపడుతు న్నారు. ఇటుక బట్టీలకు ప్రోత్సాహం అందిస్తున్న విద్యుత్ శాఖ అధికారులపై విద్యుత్ విజిలెన్స్ దృష్టిసారించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యుత్ శాఖ ఆదాయానికి గండికొడుతున్న ఇంటిదొంగలపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ప్రజల నుండి వినిపిస్తుంది.

## ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నాం...



మొదటిపేజీ తరువాయి... వికారాబాద్ జిల్లాలో నూతనంగా 22,404 రేషన్ కార్డులను మంజూరి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,48,122 రేషన్ కార్డుల ద్వారా 8,52,122 మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా నెలకు 5,582 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా పౌరసరఫరాల అధికారి మోహన్ బాబు, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HONOURABLE JUNIOR CIVIL JUDGE. PARGI, VIKARABAD DISTRICT. : AT. PARGI.**

**O.S.No. 58 of 2022**

**BETWEEN:**
Smt. Nirdrelli Amruthamma @ Padmamma
**.....Petitioner/Plaintiff.,**
**AND**
Allada Padmamma and 22 others
**.... Res/ Defendants.,**

**To.,**
1. **SRI. JANGAIAH,** S/o Jangaiah age 65 years. Occ: Business Rio H.No.3-6-290/18, Hyderguda, Hyderabad,. (who is the Defendant No: 8).,
2. **SRI. PARVA KUMAR JHABAKH,** S/o: Ski Vimal Chand Jhabakh age 57 years, Occ: Business R/o H.No. 71-69/3, Raja Dharam Karan Road, Ameerpet, Hyderabad., (who is the Defendant No:9).,
3. **SMT. RANI S. KOYA,** W/o Rama K.Koya age 65 years. Rio H.No.9-2-30, Rallpet. 1st Lane, Opp: Dr. Anjaya Hospital, Guntur., AP (who is the Defendant No. 11).,
4. **SMT. L.RAMADEVI,** W/o Lanka Surya Prakash age 46 years, Occ: Housewife R/o H.No. A/46/ Site-11, film Nagar, Road No.7 Jublee Hills Hyderabad,.(who is Defendant No. 14).,
5. **SMT VIJAYA LAXMI,** W/o:Kofdali Sayoji Rao age 65 years, R/o: Jublee Hills, Hyderabad, ( Who is the defendant No. 16).,
6. **SRI. B.RAGHU ALEKH.,** S/o: B. Vijay Kumar age 38 years. R/o Panjagutta, Hyderabad., (who is the Defendant No:17).,
7. **SRI. P.V.M. RATNAKAR RAI,** S/o Late. Koteshwar Rao age 68 years, R/o Edupugallu Post, Krishna District.,AP., (who is the Defendant No.18).,
8. **SRI. VEMULAPALLY VIKRAM,** S/o Subba Rao age 50 years, Rio Plot No. 25 KP Nagar, Vijayawada, AP ., (who is the Defendant No.19).,

**Madam/Sir.,**

Take the notice that, the plaintiff herein has filed the suit for Partition and Separate possession against you and others. That the summons and notices of you issued by this court and also this matter is posted on: 30-04-2025 for your concerned or your objection, etc.. if any.,

If you are having any objections or claims, or concern of what so-ever nature against such relief, you may appear with your objections, or claims, etc.., before this Hon'ble court on 30-04-2025 at 10-30 AM either in person or through authorized counsel or otherwise the matter will be adjudicated with due process of law.

**Date : 02-04-2025**

*" BY THE ORDER OF THE COURT."*

Sd/- **S.RAGHUNATH REDDY.,** Bsc. LL.B.,
Cell: 9948344621
**K.SRISAILAM,..**
B.A.LLB.Cell: 9603770014.
**ADVOCATES,**
**Office:** RJ TOWERS, Falt No: 104, Opp: Laxmi Narsimha swami temple, Suncity, Hydershawkote, Gandipet Mandal, Narsingi Municipality, Ranga Reddy District

# పేదలకు అండగా కాంగ్రెస్

## – వెలిజర్లలో సన్నబియ్యం పంపిణీ



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02): పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం నిలుస్తుందని, పేదలకు ఎలాంటి కష్టం వచ్చినా వారినిఆదుకోవడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని వెలిజర్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుదవారం మండల పరిధిలోని వెలిజర్ల గ్రామంలోని చౌకదర దుకాణంలో రేషన్ కార్డు దారులకు సన్నబియ్యాన్ని కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని, పేదల సంక్షేమం కోసం పనిచేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఆకలితో ఏ ఒక్కరు అలమటించవద్దనే ఆశయంతో ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మిక నిర్ణయం సన్నబియ్యం పంపిణీ అన్నారు. రేషన్ కార్డులో ఉన్న ఒక్కో సభ్యునికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంతో పేదలంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. దేశంలోనే ఇలాంటి పథకాన్ని ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం మనదేనని అన్నారు. పేదలు కూడా సంపన్నులతో సహా సన్నబియ్యం తినేవిదంగా వారికి బియ్యాన్ని అందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ పథకానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి యాదయ్య, రేషన్ డీలర్ అనిమి కల్పన, గ్రామ కాంగ్రెస్ పార్టీ నేతలు తిరుపతి యాదవ్, శివరాజ్ గౌడ్, మధుసుదన్ రెడ్డి, జాంగారి నర్సింహ్మ, యువ నాయకుడు జాంగారి రవి, కందూరి ముకుంద గౌడ్, జాంగారి జంగయ్య, దేవగిరి కృష్ణ, అనిమి గణేష్ గౌడ్, చిన్న శివరాజ్ గౌడ్, కావలి నర్సింహ్మ, యాదయ్య, దాస్యనాయక్, అన్వర్, తుప్పరి వెంకటయ్య, పెంటయ్య, మహేశ్ యాదవ్, ప్రవీణ్. జంగయ్య గౌడ్, శ్రీను నాయక్, రోషయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సేవభావాన్ని అలవర్చుకోవాలి : డాక్టర్ మృదుల







మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 2): విద్యార్థులు నిస్వార్థంగా సేవ భావాన్ని అలవర్చుకోవాలని డిగ్రీ కళశాల ప్రిన్సిపల్ డాక్టర్ మృదుల అన్నారు. బుధవారం మండలంలోని సుభాన్‌పూర్, దిలావర్ గూడ జాతీయ సేవా పథకం యూనిట్ 1, యూనిట్ 3 ముగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...విద్యార్థినులు సేవా భావాన్ని అలవర్చుకోవాలని తమ కోసం కాకుండా సమాజ హితం కోసం పనిచేయాలని స్వార్థ పూరిత భావజాలంతో ఉన్న సమాజాన్ని సమాజ చైతన్యం కోసం ఉపయోగించాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సమాజం పట్ల మనుషుల పట్ల ప్రేమ భావాన్ని కలిగి ఉండాలని సమాజానికి ఏమిస్తున్నామన్నది ప్రధానమైనదని, నా గురించి కాకుండా ఇతరుల గురించి ఆలోచించేవారు సమాజంలో సంతోషాన్ని పొందుతారని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కూడా మానవ విలువల పట్ల పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సామాజిక సేవ చాలా గొప్పదని విద్యార్థి దశలో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల వ్యక్తిత్వ వికాసం తో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. ఆర్థిక సంపద కన్నా వ్యక్తి ప్రవర్తన చాలా గొప్పదని విలువలతో కూడిన జీవితాన్ని గడపాలని పేర్కొన్నారు. జాతీయ సేవా పథకం విద్యార్థులకు ఎన్నో కొత్త విషయాలను సమిష్టి భావాన్ని సామాజిక స్పృహను కలిగిస్తాయని దేశ అభివృద్ధికి తోడ్పడతాయని సూచించారు. విద్యార్థి దశ ఇటువంటి సమాజ కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల సామాజిక బాధ్యత పెంపొందుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్ సరిత అధ్యాపక బృందానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ జీ. నర్సిహులు, డాక్టర్ ఎం మధుకర్ రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం, పంచాయితి కార్యదర్శి రాము,గుత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి

★ బీఆర్ఎస్ యువజన విభాగం మండల అద్యక్షుడు వనపర్తి బద్రినాథ్ గుప్తా



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02) : సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అద్యక్షుడు వనపర్తి బద్రినాథ్ గుప్తా డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించి 400 ఎకరాల భూముల వేలంను ప్రభుత్వం వెంటనే ఆపాలన్నారు. భవిష్యత్‌లో విద్యార్థుల జీవితాలను గాడిన పడేసే విధంగా ఉందని, తప్పుడు ఆలోచన పద్దతిలోరాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. జేసీబీలతో భూములను మొత్తం చదును చేస్తూ అడ్డు వచ్చిన విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టి దాడులు చేయడం సరైన పద్దతి కాదన్నారు.

## జిల్లేడు గ్రామములో ఎస్ సి సబ్ ప్లాన్ కింద సిసి రోడ్డు ప్రారంభం



జిల్లేడు చౌదరి గూడెం. మేజర్ న్యూస్,( ఏప్రిల్. 2):. మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో బుధవారం నాడు ఎస్ సి కాలనీ లో ఎస్ సి సబ్ ప్లాన్ కింద సి సి రోడ్డు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు ఎల్లేష్వర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా గ్రామములో ఏమి అభివృద్ధి జరుగలేదని ప్రస్తుతం మన ఎమ్మెల్యే శంకర్ చొరవతో ఈ గ్రామములో ఇందిరమ్మ ఇళ్లు, గృహ జోతి పథకం కింద 200. ల యూనిట్ల వరకు. ఉచిత విద్యుత్ బిల్ మరియు మహిళలకూ ఉచిత బస్ ప్రయాణం. రైతులకు సన్న వాడ్లకు కింటాకు 500 రూపాయలు బోనస్ గా ఇస్తున్నామని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఆలాగే పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాశుల సత్యాయ. ఏ. బాలయ్య. మద్దూరు జంగయ్య. బాలయ్య తదితులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం చివరి తేది ఏప్రిల్ 14..



మణికొండ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 2): తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం కింద ధరఖాస్తులు చేసుకొదలచిన వారు ఈ నెల 14వ తేది చివరి రోజు అని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరఖాస్తు చేసుకొవాలి అనుకున్న యువకులు మున్సిపల్ కార్యాలయంలోని ఏర్పాటుచేసిన ప్రేత్యక కౌంట ర్‌లో ఉదయం 10 నుండి సాయంత్రం 5గంటల వరకు అందుబాటులో ఉంటారని సంబంధిత వివరాల కోసం సేవా కేంద్రం ఇంచార్జి గీత్ ప్రణయ్ 9553383653కి సంప్రదించాలని అన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆర్థిక సహాయం

**ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్**



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): ఆపదలో ఉన్నవారికి ముదిరాజ్ సంఘం అండగా ఉంటుందని కందుకూరు మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల పాండు ముదిరాజ్ అన్నారు. మండలంలోని నేదునూర్ గ్రామ నివాసి పోలేమోని కుమార్ మరణించిన విషయం తెలుసుకున్న తీసుకున్న మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పాండు ఆధ్వర్యంలో మండలంలోని గ్రామాల కుల బంధువులు కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 54 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శిలు ఢిల్లీ శ్రీధర్, కొరివి సురేందర్, యూత్ అధ్యక్షులు కాకి మధు, సన్నీల వెంకటేశం, సుదర్శన్, ఉదయ్, ఈసరీ శ్రీనివాస్,గణేష్, సురేష్, కరుణాకర్, నేదునూరు కుల పెద్దలు లక్ష్మణ్, పాండు, లక్ష్మణ్, పాండు, నాగేష్, నరహరి, వెంకటేష్, శ్రీశైలం, స్వామీ, శివ, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన బడంగ్‌పేట్ మాజీ మేయర్ పారిజాత

**కాంగ్రెసు పార్టి మాత్రమే పేదలకు అండగా ఉంటుంది**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 02): కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని బడంగ్పేట్ మాజీ మేయర్ ప్రారంభించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్లలోనున్న రేషన్ దుకాణాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకాన్ని మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి తో పాటు పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేదలకు అండగా ఉండే పార్టీ అని అన్నారు. పేద ప్రజలకు ఇస్తున్న రేషన్ బియ్యం ద్వారా నాణ్యత లోపం కారణంగా అందరూ వినియోగించు లేకపోతున్నారని అన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రత్యేక దృష్టి సారించి సన్న బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎంతో ఆనందం కలిగిందని అన్నారు. ఈ పథకంపై నిర్ణయం ప్రతి ఒక్కరూ సమర్థించాల్సిందే అన్నారు. ప్రతి ప్రభుత్వం ఈ పథకాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల రాజేందర్ రెడ్డి, నాయకులు రాళ్ల గూడెం శ్రీనివాసరెడ్డి, ఎర్ర జైహింద్, బలింగని జంగయ్య, పెద్దబావి సింహారెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి, క్యారగారి శ్రీధర్, ఇక్కే శ్రీనివాస, టేకుల సుధాకర్ రెడ్డి, గోరిగే శ్రీశైలం, తూళ్ళ నరహరి గౌడ్, గట్టు బాలకృష్ణ, బొల్లపల్లి కుమార్, సూర్ణ గంటి విజయ్, నీరుడు శ్రీరాములు, వంగేటి కొండల్ రెడ్డి, మేకల సంజీవ, ఇక్కే వెంకటేశ్వర్, పగడాల రమేష్, నెల్లూరు సుధాకర్, గిరి ముదిరాజ్, శ్రీకాంత్, కిరణ్, రాజు, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.


గాడి దోన విశిష్టత

# శ్రీరామ నవమికి సర్వం సిద్ధం...

● చారిత్రకంగా ప్రసిద్ధ దివ్య క్షేత్రంగా జుంటుపల్లి శ్రీరామ క్షేత్రం ● తేది 5 నుంచి ఏప్రిల్ 8 వరకు ఉత్సవాలు ● ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ ● ముస్తాబైన జుంటుపల్లి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం ● ఆలయంలో కొలువైన సీతారామలక్ష్మణులు


23 అడుగుల అభయ ఆంజనేయ స్వామి

యాలాల, మేజర్ న్యూస్ : (ఏప్రిల్ 02) శ్రీరామ నవమి పర్వదినానికి మండలంలోని జుంటుపల్లి రామస్వామి ఆలయం ముస్తాబైంది. ఈ నెల 5 నుంచి ఏప్రిల్ 8వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. శ్రీసీతారా ముల కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ చేర్మెన్ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు గ్రామస్తులు ఏర్పాట్లు చేశారు. తాండూరు నియోజకవర్గంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా మండలం పరిధిలోని జుంటుపల్లి గ్రామ సమీపంలో అడవి ప్రాంతంలో కొండపై వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు (జాతర)తేది 5-4-2025 శనివారం అంకురార్పణం ఉ 11:05 నిలకు ధ్వజారోహణం, రాత్రి9:31 నిలకు ఎదుర్కోళ్లు 6-4-2025 ఆదివారం శ్రీవారి కల్యాణోత్సవం ఉ "11:46 ని"లకు రాత్రి 8:31ని"లకు విమాన రథోత్సవం సోమవారం 7-4-2025 పెరుగు వసంతము మధ్యాహ్నం 2:35 ని"లకు వసంతోత్సవం శేష వాహన సేవ మంగళవారం 8-4-2025 శ్రీ మహాలక్ష్మి పూజ 09:15ని"లకు హరికథ కాలక్షేపం అన్నదానం ఉత్సవ సమప్తి ఉంటుంది అని ఆలయ చైర్మన్ శ్యాంసుందర్ రావు దేశముఖ్ తెలిపారు.

**ఆలయ చరిత్ర.....**

ఈ ఆలయం తాండూర్ నియోజకవర్గం నుండి 12 కిలోమీటర్ల దూరంలో కొడంగల్ వెళ్లే మార్గంలో జుంటుగిరిలపై 800 సంవత్సరాల క్రితం వెలసిన అప్పటి ఈ ప్రాంతం దట్టమైన అభయ అరణ్యం ఉండేది. ఈ అరణ్య ప్రాంతానికి యాదవ వంశమున జన్మించిన ఇద్దరూ అన్నదమ్ములు వెంకట ఉద్దండరావ్ కృష్ణ, ఉద్దండరావు గోవుల కాపరులుగా ఉంటూ తమ గోమందాలతో పాటు తరచూ ఈ ప్రాంతానికి వేటకై వచ్చేవారు. అయితే ఒక రోజు ఆ అడవి ప్రాంతంలో తమ గోవులు తప్పిపోవడంతో వేటలో సైతం విఫలం కావడం సకాలంలో గోవులు దొరకకపోవడంతో వంటి పరిమాణాల వల్ల ఆరోజు రాత్రికి అడవి ప్రాంతంలోనే ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది. అందువల్ల జుంటుగిరిలా క్రింత ఓ మేడి చెట్టు క్రింద నిద్రించారు, ఆ సమయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వెంకట ఉద్దండరావుకు స్వప్నంలోకి వచ్చి వారు నిద్రిస్తున్న పక్కనే ఉన్న కోనేరులో నేను నాన్న విషయాన్ని తెలిపినట్లు నిద్ర లేచిన తర్వాత వెంకట ఉద్దండరావు తమ్ముడైన కృష్ణ ఉద్దండరావుతో తెలిపిన ముఖ మార్చిన గురించి పక్కనే ఉన్న పుష్కరిణి లోకి వెళ్లి రెండు చేతులతో నీరు తీసుకోగా ఓ శిలాఫలకం చేతుల్లోకి వచ్చింది దాన్ని రాయిగా భావించి కోనేరు గట్టుపై ఉంచి మళ్లీ నీటిలోకి వెళ్లి నీటిలోకి రెండు చేతులను ముంచగా మరో శిలాఫలకం వచ్చింది. ఇలా మూడుసార్లు వచ్చినప్పటికీ వాటిని రాళ్లగా భావించి వారు వారి కార్యక్రమంలో నిమగ్నమైనారు. వారు మళ్లీ అదే రోజు రాత్రి కోదండపాణి పై వారికి స్వప్నంలోకి వచ్చి ఉదయం మీ చేతుల్లోకి వచ్చిన శిలాఫలకాలు అవి రామ లక్ష్మణ సీతమ్మలవిగా వారికి తెలియపరచడం జరిగింది.


శ్రీ రామలింగేశ్వర స్వామి

ఆమూర్తులను గిరి పైకి తెచ్చి సాలిగ్రాంతో కూడిన ఆదిశేషులతో కూడిన శిలకు ప్రతిష్టాపనకు గాని ఆలయ నిర్మాణానికి గాని వారి వద్ద ధనము లేదు




మూల విరాట్

ధాన్యం లేదు శక్తి లేదు భక్తి మాత్రమే మిగిలింది అప్పుడు వెంకట ఉద్దండరావు బాల బ్రహ్మచారిగా ఉన్నాడు. ఆ స్వామియే ప్రత్యక్ష దైవంగా భావించి మందిర నిర్మాణాన్ని ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వచ్చి ఎవరి కష్టమునకు వారు మట్టి బొడ్డేలు కట్టడం ఆరంభించారు. వారి వారికి అందులో తగ్గిన కూలి మాత్రమే దొరికింది అయితే అప్పట్లో జాగిర్దార్ పాలన కొనసాగుతుంది. కనుక అనుమతి లేనిదే మందిర నిర్మాణం చేస్తున్నందున అధికారులు వెంకట ఉద్దండరావును చెరసాలలో వేసి బంధించి తాళం వేయడంతో తారలు విడివిడిగా పడినవి అప్పుడు అధికారులు విషయాన్ని జగిర్ దారుకు తెలపగా అది చూసి జాంగిర్ దారు ఆశ్చర్యానికి గురైవారి భక్తికి మెచ్చి జుంటుపల్లి జాగీర్దార్ ను వెంకట ఉద్దండరావును ఇన్నాముగా రాసి ఇచ్చినారు అప్పటినుండి అతడు బ్రహ్మచారిగా ఉంటూ తన తమ్ముడు కృష్ణ ఉద్దండరావుకు వివాహం జరిపించి వెంకట ఉద్దండరావు జమీందారుగా ఉంటూ స్వామివారికి ద్వికాల పూజలు చేస్తూ పూజారిగా నిలిచారు. అప్పటినుండి ఆనవాయితీగా వారి వంశకులే దేవాలయ కార్యక్రమాలకు ప్రతి సంవత్సరము 8వ తరం వారు ఆలయ కార్యక్రమాలు నిర్వహిస్తారు. కాగా ఈసారి శ్యాంసుందర్ రావు ఆలయ చైర్మన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ మేనేజర్ రాజేందర్ రెడ్డి తెలిపారు. వ్యవస్థాపక ధర్మకర్తల మండలి అధ్యక్షతన ఆ మండలి జే శ్యాంసుందర్ రావు దంపతుల చేతుల మీదుగా అయోధ్య నగరదీశ్వరులు దశరథ మహారాజు జేష్ట పుత్రుడు శ్రీరామచంద్రమూర్తికి మిథిలాలోన నగరదీశ్వరులు జనక మహారాజు ఏకైక పుత్రిక సీతాదేవిని ఇచ్చి ఈనెల 06న శ్రీరామనవమి సందర్భంగా వివాహము జరుపుచున్నారు. అయితే ఈ ఆలయంలో ఆలయ ప్రాంగణంలో ఆలయ చుట్టుపక్కల అనేక విశేషాలు దాగి ఉన్నాయి స్వామి వారి నాభి నుండి తీర్థం రావడం అనేది ఇప్పటికీ ఎప్పటికీ తెలియని రహస్యమే స్వామి వారి మూల శిలాల్లో కాళ్ల వరకు ఆంజనేయస్వామి అవతారం పైన వరకు లక్ష్మీనరసింహస్వామి అవతారంగా, కంఠం పైన ఆదిశేషుడు అవతారం తర్వాత సాలిగ్రాం నాలుగవ అవతారం కలిపి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంగా వెలసింది అలాగే పూజారి వరదరాజ్ జోషి ద్వారా విశిష్ట గురించి వింటే ఆచార్యమేయక తప్పది.


ఆలయం ముందు మహా వృక్షం

**గాడిదొన విశిష్టత....**

ఆదివారం అమావాస్యతో పాటు పర్వదినాలలో పిల్లలు కాని వారు సోమిడ్డి తగిలిన పిల్లలు ఇతరత్రా రుగ్మతలు కలవారు ఆ దోనలో స్నానాలు చేసుకొని వారి వారి శరీరాలపై ఉన్న బట్టలను అక్కడే వదిలేసి స్వామివారి పుష్కరిలో స్నానం చేసుకొని స్వామివారికి దర్శించుకుంటారు.

**మహా వృక్షం విశేషం....**

ఉదయం నాలుగు గంటలకు చెట్టుకు మొగ్గలు వేయడం రాత్రి 12 గంటలకు పుష్పాలుగా మారి ఉదయం సూర్య రష్మీ కంటే ముందు స్వామివారి పూజ సమయానికి ఆ పువ్వులు రాలిపోవడం జరుగుతుంది. అయితే ఇలాంటి వృక్షం తమిళనాడు రాష్ట్రంలో రామేశ్వరంలో ఉన్నట్లు తెలుస్తుంది. ఈ వృక్షంకు పేరు లేకపోవడం ఆశ్చర్యం ఆ వృక్షంపై సైంటిస్టులు పేరు కనుక్కోకపోవడం విశేషం రాములవారు సీతమ్మను లంక నుండి తీసుకొని ఈ మార్గం గుండెనే వెళ్లడం జరిగిందని తెలుస్తుంది. అందుకు నిదర్శనం గుడికి వాయువు దిశలో ఒక పెద్ద బండరాయి గలదు ఆ బండకు రాములవారు బాణం కొట్టగా ఆ బండ బాన ఆకారంలో చీలి పోయి చివరికీ నీళ్ళు ఉద్భవించాయి, శ్రీరాముడు జైత్ర యాత్రల్లో భాగంగా ఈ దేవాలయ సమీపంలో బస చేసినట్లు పూర్వీకులు చెబుతుంటారు. ఇక్కడ బస చేసినప్పుడు సీతాదేవి స్నానమాచరించడానికి దరిదాపుల్లో ఎలాంటి నీటి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శ్రీరాముడు గుర్తించాడు. ఆ సమయంలో శ్రీరాముడు తన బాణంతో అక్కడి కొండలపై ఉన్న పెద్ద బండరాయిని చీల్చాడు. దీంతో బండరాయి రెండుగా చీలిపోయి, అందులోంచి నీటిధార బయ టకు వచ్చింది. అప్పుడు అక్కడ సీతాదేవి స్నాన మాచరించినట్లు ఇక్కడి వారు చెబుతుంటారు. దీనినే గాడి దోనేగా ఇక్కడి వారు పిలుస్తుంటారు. ఈ దోనేలో నీరు ఎప్పుడూ ఉంటుంది. భక్తులు ఇక్కడే స్నానమాచరిస్తారు. ఈ దోనేలో స్నానమాచరిస్తే సుఖ సంతోషాలతో పాటు సంతాన ప్రాప్తి కలుగు తుందని భక్తుల నమ్మకం. రెండు కోనేరుల మధ్యలో త్రేత్రాయుగంలో స్వయంబుగా వేలసిన రాముడు సీత సమేతముగా ప్రతిష్ఠించిన బ్రహ్మనూత్రం కలిసిన మహాశివలింగం ప్రతిష్టాపన చేసి పూజ కార్యక్రమం చేశారు.

- 23 అడుగుల ఏకశిలా అభయాంజనేయ స్వామి...
- అన్నదానం నిర్వాహకుడు ఎఫ్ ఎస్ గిరి....

గత 42 సంవత్సరాలు నుండి పగిడిపల్లి గ్రామనికి చెందిన ఎఫ్ ఎస్ గిరి బిల్డర్ (పూణే) అన్నదానం నిర్వహిస్తారు.

- ఆలయంలో నూతన కళ్యాణమండపం 25 లక్షలతో ఏర్పాటు....
- శ్రీమతి సరస్వతి దేవి పర్తాని జ్ఞాపకార్థకం శ్రీనివాస పర్తాని తాండూరు

**శాశ్వత నిర్మాణములు**

ఈ ఆలయము అతి పురాతనమైనది. చారిత్రాత్మకమైనది. ఆధునిక కాలనుగుణ వసతులు లేవు. అధునాతనంగా గదుల నిర్మాణమునకై ఆలయోద్ధరణకై విరాళాలు ఇచ్చి అభివృద్ధికి తోడ్పడగలరని భక్తులకు విన్నవించడమైనది. విరాళాలు ఇచ్చు దాతలు విరాళము ఇచ్చి రశీదు పొందగలరు.

**భక్తులకు ముఖ్య గమనిక**

శ్రీ సీతారామచంద్రులవారి విమాన గోపుర నిర్మాణము కళ్యాణ మంటపము మరియు అన్నదాన సత్రము నిర్మాణము గురించి ప్రహరీగోడ నిర్మాణము కొరకు భక్తులు విరాళములు ఇవ్వగలరని కోరుచున్నాము. తాండూరు, కొడంగల్ నుండి బస్సు సౌకర్యం కలదు.

**ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి**
**: శ్యాంసుందర్ రావు, ఆలయ చైర్మన్**



రామస్వామి మహోత్సవానికి కల్యాణ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసర మైనా చర్యలు తీసుకుం టున్నాం. భక్తులకు తాగునీరు, ఉండడానికి వసతి, శాంతి భద్రతల కోసం పోలీసుల బందో బస్తు ఏర్పాటు చేశాం.

# బిజెఎంసిలో రోజు విడిచి రోజు మంచి నీటి సరఫరా చేయండి: రావుల కోళ్ల నాగరాజ్



గండిపేట్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో నీళ్లు లేక అల్లాడుతున్న ప్రజలు జలమండలి కిస్మత్పూర్ సెక్షన్ మేనేజర్ పై నీటి సమస్యలపై బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల మండిపాటు... బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రావుల కోళ్ల నాగరాజ్, ప్రధాన కార్యదర్శి వి.రాముడు యాదవ్, బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి బుధవారం జలమండలి అధికారులకు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రావుల కోళ్ల నాగరాజ్ మాట్లాడుతూ... బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీటి సమస్య తీవ్రంగా అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చాలని నీటి ఎద్దడి తలెత్తకుండా పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. వేసవి కాలం ప్రారంభంలోనే నీటి సమస్య తీవ్రంగా ఉండడం చూస్తుంటే రానున్న రోజుల్లో వారానికి ఒకసారి కూడా మంచినీరు సరఫరా అయ్యే పరిస్థితి కనపడడం లేదు అని ఆందోళన వ్యక్తం చేశారు.కార్పొరేషన్ పరిధిలోని నివాసాల్లో వెన్నెల తీవ్రతకు బోర్లు ఎండిపోయాయి అని తెలిపారు. నీటి అవసరాల కోసం ప్రజలు వాటర్ ట్యాంకర్లు కొని పోయించుకునే పరిస్థితి సామాన్య మధ్యతరగతి కుటుంబాల వద్ద లేదని అన్నారు .జలమండలి శాఖ నుండి ప్రజలకు రోజు విడిచి రోజు ఖచ్చితంగా నీళ్లు సరఫరా చేయాలని చెప్పారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో హిమాయత్ సాగర్ జలాశయం ఉన్నప్పటికీ ప్రజలకు మంచినీళ్లు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి కార్పొరేషన్ లో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు జలమండలి అధికారుల సమన్వయ లోపం వల్లనే మంచినీటి సమస్య ఏర్పడిందని అన్నారు నీళ్లు లేక ప్రజల అవస్థలు పడుతున్నారని, వారి బాధ అధికారులకు అర్థం కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు రోజు విడిచి రోజు త్రాగు నీటి అందించిందని గుర్తు చేశారు. నాలుగైదు సంవత్సరాల నుంచి లేని సమస్య మళ్లీ మొదలైందని వారం పది రోజులకు ఒకసారి నల్ల నీళ్లు వస్తున్నాయని ప్రజలు నల్ల నీరు ఎప్పుడు వస్తుందో అని పడిగాపులు కాస్తున్నారని. సరఫరా అయ్యే నీరు కూడా అర్ధరాత్రి పూట రావడంతో ఉద్యోగాలు కూడా చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నగర జనాభాకు అనుగుణంగా ముందస్తు ప్రణాళిక లేకపోవడం వలనే నేడు నీటి కష్టాలు తలెత్తిందని అన్నారు. ఎండాకాలం ప్రారంభంలోనే మంచినీటి సమస్య ఇలా ఉంటే మునుముందు పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు, ఏప్రిల్, మే ,నెలలో తమ పరిస్థితి ఏంటని ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి మంచినీటి సమస్య లేకుండా రోజు విడిచి రోజు నీళ్లు సరఫరా చేయాలని అధికారులను కోరారు. మంచినీటి సమస్య పరిష్కరించకపోతే రాబోవు రోజులలో బి ఆర్ ఎస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వి. రాముడు యాదవ్, వెంకటేష్,గంగాని రవికుమార్, సుధాకర్, శాంతి, పాండు,మురళి,పెంటయ్య యాదవ్, వినోద్,మహేష్, రాజ్ కుమార్, ఇస్మాయిల్, జావేద్, మల్లేశ్వరి,మురళి, సిహెచ్ రాజు, హరికృష్ణ, ఉదయ్,సాయి, కాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యంతో పేదలకు ప్రతిరోజు పండుగ

## -ముడిమ్యాల సొసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 2) ః సన్నబియ్యంతో పేదలకు ప్రతిరోజు పండుగ అని ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో బుధవారం సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పేదల మూడు పూటల తృప్తిగా భోజనం చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృసి చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, మైనార్టీ అధ్యక్షులు వాజిద్, నాయకులు వినోద్, ఖాజామోయినోద్దిన్, మాధవ్‌రెడ్డి, మల్లప్ప, శంకర్‌గౌడ్, హైమత్, శ్రీనివాస్‌గౌడ్, రవియాదవ్, వై.రాంచెంద్రయ్య, లక్ష్మయ్య, మంగలి శ్రీనివాస్, సుధాకర్‌గౌడ్, రమేష్‌గౌడ్, రేషన్ డీలర్ సాయినాథ్ తదితరులు ఉన్నారు.

# వన్ నేషన్ వన్ రేషన్ బిజెపి లక్ష్యం : నయీమ్ అడ్వకేట్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): పేద,మధ్యతరగతి ప్రజల కోసం కేంద్ర ప్రభుత్వం బిజెపి వన్ నేషన్ వన్ రేషన్ పథకం ప్రవేశ పెట్టిందని మామిడిపల్లి బీజేపీ నాయకులు ఎండి నయీమ్ అడ్వకేట్ అన్నారు. ఈ సందర్భంగా నయీమ్ మాట్లాడుతూ.దేశంలో అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్లుగా మన తెలంగాణలో కూడా తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం ఉచితంగా అందిస్తుందని, ప్రజలు గ్రహించాలని కోరారు. నరేంద్ర మోది ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్రంలో కూడా ఈ పథకం ప్రవేశపెట్టిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంలో కూడా నరేంద్ర మోడీ ప్రభుత్వం 50% సబ్సిడీ అందిస్తుందన్నారు. ఇప్పటివరకు రేషన్ కార్డు పైన అందించిన ఉచిత బియ్యంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇస్తున్న వాటా 56% ఉందన్నారు. రాష్ట్రంలో మొత్తం 76 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉంటే, వీటి ద్వారా 2.80 కోట్ల మందికి లబ్ధి చేరుతుందని, దీనికి ప్రతినెల 10.665 కోట్లు ఖర్చు అవుతుందని, ఇందులో మోది ప్రభుత్వం 5,480 కోట్లు అందిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం కేవలం 44% మాత్రమే ఇస్తుందని గుర్తు చేశారు. తెలంగాణ రేషన్ షాపులు ఎక్కడ కూడా మోది పేరు కానీ ఫోటో కానీ పెట్టలేదని, ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సరైన పద్ధతి కాదని తెలిపారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంలో కూడా కేంద్ర ప్రభుత్వం వాటా ఉందని ప్రజలందరూ గ్రహించాలని తెలిపారు.

# విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

## కేజిబివి పాఠశాలను సందర్శించిన డిఈఓ



కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 02) : విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దని రంగారెడ్డి జిల్లా డిఈవో సుశీందరావు అన్నారు. బుదవారం కొందుర్గు మండల కేంద్రం పులుసుమామిడి కేజిబివి పాఠశాలను డిఈఓ సందర్శించారు. ఇటివల పాఠశాలలో ఎలుకలు తొమ్మిది మంది విద్యార్థులను కరిచినట్లు వార్తలు రావడంతో ఆయన స్పందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల ఆరోగ్యం పట్ల, చదువు పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. నిరుపేద విద్యార్థుల కోసం ఉపాద్యాయులు నిరంతరం బాద్యతగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఉండే గదులన్నింటిని క్షుణ్ణంగా పరిశీలించారు. భవిష్యత్తులో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య విషయం డాక్టర్ల సూచనలు పాటించే విధంగా చూడాలని ప్రత్యేక అధికారి పాఠశాల ప్రదానోపాధ్యాయులు నిస్సికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీ అనురాధ, డిప్యూటిడిఎమ్‌హెచ్‌ఓ విజయలక్ష్మీ, శ్రీనివాస్,ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడులతో శబరికి తరలిన అయ్యప్ప భక్తులు

★మాలధారణ గురుస్వామి గిరీష్ నాయర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, పాల్గొన్న భక్తులు



నందిగామ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02): నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయంలో బుధవారం ఇరుముడుల కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మాలధారణ గురుస్వామి గిరీష్‌నాయర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి అయ్యప్ప మాలధారభక్తులతో పాటు నందిగామ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మాలధారణ భక్తులు ఇరుముడులతో శబరిమలైకు తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారణ భక్తులు, వివిధ గ్రామాల ప్రజలతో పాటు అయ్యప్ప దేవాలయకమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ బయలుదేరిన బీసీ నాయకులు



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించుటకు తీర్మానం చేశారు. బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని కందుకూరు మండలం నేదునూరు బీసీ నాయకులు బుధవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నాలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రకంటి రవీందర్ గౌడ్, నరహరి, బిక్షపతి, సాటు మైసయ్య, శ్రీశైలం, సాయి, సిద్దు, మహేందర్, బుచ్చయ్య, శివరాజా, తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి చతుర్ధ వార్షికోత్సవం





శంషాబాద్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02) 5 : శంషాబాద్ మండలం అమ్మపల్లి శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవా లయ ప్రాంగ ణములో గల శ్రీ అభయ ఆంజనేయ స్వామి చతుర్ధ వార్షికోత్సవం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 06:00 నుండి స్వామి వారికి అభిషేకములు హొమాలు వేద పండితులు ఆధ్వర్యములో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్కుడ గ్రామ నుండి భక్తులు పాల్గొని స్వామి వారిని దివ్య దర్శనం చేసుకొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బుక్క వేణుగోపాల్ ,అభయ ఆంజనేయ స్వామి వారి భక్త బదం నర్కూడ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -తంగడపల్లిలో సన్నబియ్యం పంపిణీ



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఏప్రిల్ 2) ః సన్నబియ్యంతో ప్రతి పేదవాడి కడుపు నిండుతుందని గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కె.పాండు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం మండల పరిధిలోని తంగడపల్లి గ్రామంలో ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం రేవంత్‌రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారని, నిరుపేదలకు సన్నబియ్యం పంపిణీ చేసి ఇచ్చన మాటను కాంగ్రెస్‌ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు. సన్నబియ్యం ప్రతి పేదవాడి కడుపు నిండుతుందని, ఈ పథకం పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేరుస్తుందన్నారు. సన్నబియ్యం పథకం దేశచరిత్రలో గొప్ప పథకమని, ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూషసత్తయ్యగౌడ్, డీలర్ ఎండీ సలీమ్, సల్మాన్‌ఖాన్, పి.శివకుమార్‌యాదవ్, కె.అరుణ్‌కుమార్‌యాదవ్, మహేష్‌గౌడ్, ఎండీ అక్రమ్‌పాషా, ఎండీ అసిఫ్, రాఘవరెడ్డి, జి.రాజు తదితరులు ఉన్నారు.

# అనుమానస్పద స్థితిలో గుర్తు తెలియని మహిళ మృతి...

● సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఏస్పీ బాలకృష్ణరెడ్డి, రూరల్ సీఐ నగేష్ ● హత్యచారం చేసి హత్యచేసి ఉంటారనే అనుమానాలు ● విచారణ జరుపుతున్న పోలీసులు



పెద్దేముల్ గ్రామ శివారుల్లోని కోటపల్లి ప్రాజెక్టు కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం

పెద్దేముల్, మేజర్‌న్యూస్(మార్చి 02):

అనుమానస్పదస్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన బుదవారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిదిలో చోటుచేసుకుంది.పెద్దేముల్ మండల కేంద్రంలోని తాండూరు-సంగారెడ్డి మార్గంలోని పెద్ద కినాల్ పక్కన కోటపల్లి ప్రాజెక్టు డి-15 నెంబర్ కాలువలోని నీటిలో ఓ మహిళ శవమై కనిపించింది.మృతురాలు సుమారు 30 నుండి 35 సంవత్సరాలు ఉంటుందని అంచవేస్తున్నారు. శరీరంపై ఎర్ర రంగు రవికే, ఎర్ర చీర ఉంది.బుదవారం ఉదయం 6గంటల సమయంలో అటు వైపు పోలాలకు వెళ్లె రైతులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.సమచారం అందుకున్న పెద్దేముల్ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకోని పోలాలకు వెళ్లె రైతులతో, అటు వెళ్లె రైతులతో విచారణ చేపట్టారు. సంఘటన స్థలం వద్ద మహిళను లాగుకోని కోటపల్లి ప్రాజెక్లు కాలువలో కనబడిన ఆనవాళ్లను పరిశీలించారు. అక్కడికి ఎవనిరి వెళ్లనివ్వకుండా పోలీసులు చుశారు. ఈ విషయాన్ని తెలసుకున్న తాండూరు డీఏస్పీ బాలకృష్ణరెడ్డి, తాండూరు రూరల్ సీఐ నగేష్, యాలల ఎస్ఐ గిరి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి, విచారణ చేపట్టారు.మృతురాలు ఎవరనే విషయం సాయంత్రం 5గంటల వరకు తెలియరాలేదు. మృతురాలును గుర్తు పట్టకుండా అమో మొకం పై కిరోసిన్ లేదా, పెట్రోల్‌పోసి నిప్పటించారు. అమో ఎడుమ చేతిపై యశోద అనే మచ్చుబోట్టు ఉంది.దానిని తుడిచి పెట్టె ప్రయత్నం కూడ చేశారు.పచ్చుబోట్టుపై నిప్పుపెట్టిన చేతిపై ఉన్న పచ్చుబోట్టు చెరిగిపోలేదు.పెద్దేముల్ గ్రామ సమీపంలోని కోటపల్లి ప్రాజెక్టు కాలువలో గుర్తు తెలియని మహిళ ఓ శవం ఉందని తెలియడంతో గ్రామం నుండి పెద్ద ఎత్తున ప్రజలు చుడటానికి వచ్చారు.అక్కడికి వచ్చిన వారితో పాటు ఇతర గ్రామాల నుండి వచ్చిన వారితో పోలీసులు మాట్లాడారు.కాలువలో పడి మృతి చెందిన మృతురాలును ఎవరు గుర్తించలేక పోయారు.దీంతో పోలీసులు క్లూజ్‌టీం , డాగ్ స్క్వాడ్‌లను రప్పించారు.క్లూజ్ టీం పోలీసులు సంఘటన వద్ద లభించిన మధ్యం సీసాలు, వాటర్ బాటీల్, మృతురాలు చేతికి పగిలిన గాజులు,అమో వెలిముద్రలతో పాటు వారికి నేరపరిశీలను అవసరమైన వాటిని సేకరించారు. పోలీస్ డాగ్ సంఘటన స్థలం నుండి పెద్దేముల్ పెద్ద చెరువు వైపు సుమారు రెండు కిలో మీటర్ల దూరం నుండి ఓ ఫాంమౌజ్ వైపు వెళ్లడంతో ఫామౌజ్‌లో పనిచేస్తున్న వారితో పోలీసులు కులిపని చేసే కులీలతో విచారించారు. అక్కడ పనిచేసే కులీలతో ఎవరైన ఇక్కడి నుండి వెళ్లార అని ఆరా తీశారు.అందరు ఉన్నారని చెప్పడంతో అందులో పనిచేసే మగవారిని విచారణ కోసం పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



మృతురాలు చేతిపై యశోద అని పచ్చుబోట్టు ఉన్న దృశ్యం

★ నేరస్థులను త్వరలో పట్టుకుంటాం : డీఏస్పీ బాలకృష్ణరెడ్డి

కోటపల్లి ప్రాజెక్టు కాలువలో మృతి చెందిన మహిళ ఎవరనే విషయం తెలియరాలేదు.పరిసరాలల్లో ఉన్న పరిశ్రమల్లో విచారణ జరుపుతాం. త్వరలో నేరస్థులను పట్టుకుంటాం పోస్టుమార్ధం నివేధిక అనంతరం ఏం జరిగిందనే విషయాలు తెలుస్తాయి. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరు అమో మెకంపై కిరోసిన్, లేదా పెట్రోల్ పోసి నిప్పంటించి గుర్తు తెలియకుండా చూశారు. అమో చేతిపై యశోద అనే పచ్చబోట్టు ఉంది. అది కూడ తురిచే ప్రయత్నం చేశారు. త్వరల్లో నిందితులను పట్టుకుంటాం.

సంఘటన స్థలం వద్ద క్లూజ్ టీం పరిశీలిస్తున్న దృశ్యం





సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న తాండూరు డీఏస్పీ బాలకృష్ణరెడ్డి, రూరల్ సీఐ నగేష్

# న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...

● వికారాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూలి బస్వరాజ్ పటేల్ ● బాధ్యతలు చేపట్టిన వికారాబాద్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ




బాధ్యతలు చేపట్టిన వికారాబాద్ బార్ అసోసియేషన్ నూతన కమిటీ.

వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 02): న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వికారాబాద్ అసోసియేషన్ అధ్యక్షులు నూలి బసవరాజ్ పటేల్ తెలిపారు. బుధవారం వికారాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూలి బసవరాజు పటేల్,జనరల్ సెక్రెటరీ పోలీస్ వెంకట్ రెడ్డి,కార్యవర్గ సభ్యులు వికారాబాద్ కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు బసవరాజ్ పటేల్ మాట్లాడుతూ....న్యాయవాదుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసి సమస్యలు పరిష్కరించి న్యాయం చేస్తామన్నారు. వికారాబాద్ కోర్టు కొత్త భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. జూనియర్ న్యాయటవాదులకు విజ్ఞానం పెంపొందించేందుకు శిక్షణ తరగతులు నిర్వహణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గోవర్ధన్ రెడ్డి కమల్ రెడ్డి , అశోక్ , లవకుమార్ మాధవ్ రెడ్డి నాగేందర్ గౌడ్ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, న్యాయవాద సంఘం ఉపాధ్యక్షుడు ఏ.శంకరయ్య, సంయుక్త కార్యదర్శి పి.ఆనంద్, మహిళా ప్రతినిధి ఎం.వసుంధర, కోశాధికారి మోహన్ రాథోడ్, గ్రంథాలయ కార్యదర్శి సాయిరాం, క్రీడా మరియు సాంస్కృతిక కార్యదర్శి పరమేష్, కార్యవర్గ సభ్యులు పరశురామ్, అయూబ్, యాసిన్ ఖురేషి అనంతయ్య సీనియర్ న్యాయవాదులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న నూతన అధ్యక్షుడు బస్వరాజ్‌పటేల్.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

ఎస్ఎం.గౌసన్, కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు



కొడంగల్, ఏప్రిల్ 2 (మేజర్‌న్యూస్): రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు ప్రభుత్వం సన్న బియ్యంను పంపిణీ చేయడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ మైనారిటీ నాయకుడు ఎస్ఎం. గౌసన్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పేదల సంక్షేమ మే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, సీఎం రేవంత్‌రెడ్డి అర్హులైన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. ప్రతీ పేదవాడి కడుపు నిండా అన్నం పెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్య పడుతుందన్నారు.

# ఇండియన్ ఆర్మీలో ఉద్యోగ అవకాశాలు

● మేడ్చల్ జిల్లా నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమం
● మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి యం. రాధిక



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారిణి యం. రాధిక నిరుద్యోగ యువత కోసం ఇండియన్ ఆర్మీ అవగాహన కార్యక్రమం నిర్వహించను న్నారని, ఆసక్తిగల అభ్యర్థులు ఇండియన్ ఆర్మీ నియామక ప్రక్రియలో పాల్గొనాలనుకుంటే, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ మరియు అప్లికేషన్ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుందని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇండియన్ ఆర్మీలో వివిధ కేటగిరీలలో ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా, అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్, అగ్నివీర్ (క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్), అగ్నివీర్ ట్రేడ్స్మన్ (10వ తరగతి పాస్), అగ్నివీర్ ట్రేడ్స్మన్ (8వ తరగతి పాస్) వర్గాల్లో ఖాళీలు ఉన్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులు కనీసం రెండు కేటగిరీలకు దరఖాస్తు చేసుకోవచ్చు.అదనంగా, ఐటీఐ, డిప్లమో, ఎస్ఎస్సీ అర్హతలు ఉన్న అభ్యర్థులకు బోనస్ మార్కులు కేటాయించబడతా యి. ఎంపిక ప్రక్రియలో భాగంగా 13 భాషల్లో కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఆన్లైన్ విధానంలో నిర్వహించనున్నారు. అభ్యర్థులు ఏప్రిల్ 10, 2025లోపు www.joinindianarmy.nic.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.అభ్యర్థులు జూన్ 2025 మాసంలో సంబంధిత వెబ్‌సైట్ నుండి అడ్మిట్ కార్డు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. తదుపరి అప్డేట్స్ కోసం అభ్యర్థులు వెబ్‌సైట్‌ను మరియు తమ ఈమెయిల్ ఐడీలను పరిశీలించుకోవాలని సూచించారు. మెరిట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని, ఏవైనా సందేహాలుంటే సికింద్రాబాద్ రిక్రూటింగ్ కార్యాలయం ఫోన్ నంబర్ 040-27740205 ద్వారా సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

# దరఖాస్తుల గడువు పొడిగింపు...

## డీఎండబ్ల్యూఓ హనుమంతరావు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):రాజీవ్ యువ వికాస పథకము ద్వార స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు గడువు 14.04.2025 వరకు పొడిగించారని డిఎండబ్ల్యూఓ హనుమంతరావు తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం ద్వార మైనారిటీలు అనగా ముస్లిములు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు మరియు పారశిల కొరకు అర్హులైన అభ్యర్థులు OBMMS పోర్టల్ https://tgobmm-snew.cgg.gov.in ద్వారా ఏప్రిల్ 14 వతేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

**అర్హతలు:** వ్యవసాయ పథకాలకు 21-55 సంవత్సరాలు (జూలై 1నాటికి), వ్యవసాయ మరియు సంబంధిత రంగాలకు: 21 నుండి 60 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని ఆయన తెలిపారు.దరఖాస్తు చేసుకునే వారికి ఆధార్ , రేషన్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం కలిగి ఉండాలని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.1,50,000 లోపు, పట్టణ ప్రాంతాలలో సంవత్సరానికి రూ.2,00,000 మించకుండ ఉండాలని అన్నారు.తెలంగాణ ఏర్పాటు తర్వాత జారీ చేసిన కుల ధ్రువికరణ పత్రము కలిగి ఉండాలని తెలిపారు. రవాణా పథకాలకు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, అదేవిధంగా వ్యవసాయ పథకాలకు పథకాలకు పట్టాదార్ పాస్ బుక్ ఉండాలని తెలిపారు.దివ్యాంగులకు సదరం ధ్రువపత్రం కలిగి ఉండాలని అన్నారు. మొత్తం లక్ష్యంలో మహిళలకు కనీసం 25 శాతం, అదేవిధంగా ఒంటరి మరియు వితంతువులు, వికలాంగులు కనీసం 5 శాతం అర్హులని తెలిపారు. తెలంగాణ ఉద్యమ వీరులు, ఎస్సీ ఉపవర్గ ఉద్యమాల్లో త్యాగం చేసిన వారి కుటుంబాలు, స్వయం ఉపాధిక లో నైపుణ్యం ఉన్నవారు OBMMS పోర్టల్లో నమోదు చేసుకొని అట్టి ఫారమ్ ను డౌన్లోడ్ చేసుకొని తెలుపబడిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నకు సమర్పించాలని అదేవిధంగా పట్టణ ప్రాంతాలకు చెందిన వారు మున్సిపల్ కార్యాలయములో సమర్పించాలని ఆయన తెలిపారు.ఒక కుటుంబానికి /రేషన్ కార్డుకి చెంది గత 5 సంవత్సరాల్లో ప్రభుత్వము నుండి లబ్ది (సబ్సిడీ) పొందిన వారు అనర్హులని ఆయన తెలిపారు. ఆర్థికంగా సాధ్యమయ్యే స్వయం ఉపాధి కార్యకలాపాన్ని ఎంపిక చేసుకోవాలి డిఎండబ్ల్యుఓ హన్మంతరావు తెలిపారు.

# రాజీవ్ యువ వికాస పథకాన్ని అధికారులు అప్రమత్తంగా ఉండి అమలు చేయాలి

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశం



వీసీ ద్వారా అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 02): రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని,ఈ పథకం అమలుకు అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి ఎం పి డిఓలు, తహసీల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్‌లకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రతి మండల కేంద్రంలో రాజీవ్ యువ వికాస కేంద్రం ఏర్పాటు చేసి, రాజీవ్ యువ వికాస కేంద్రాల ద్వారా లబ్ధి దారులనుండి దరఖాస్తుల సేకరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఏప్రిల్ 14 వరకు దరఖాస్తులు స్వీకరించండము జరుగుతుందని, రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని ఆదేశించారు.లబ్ధి దారులకు సంబందించిన కుల, ఆదాయ, ధ్రువీకరణ సర్టిఫికెట్ లను తహసీల్దార్ లు వెంటనే జారీ చేయాలనీ అధికారులకు ఆదేశించారు. 50 వేల వరకు లబ్ధి పొందిన వారికి వారం రోజులపాటు, 50 వేల నుంచి రెండు లక్షల వరకు లబ్ధి పొందిన వారికి 15 రోజులపాటు, 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు ప్రయోజనం పొందిన వారికి నెలరోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు ఉంటాయని, శిక్షణ పూర్తి చేసుకొని వచ్చిన వారికి వెంటనే గ్రౌండింగ్ చేసి నగదు అందజేయాల్సి ఉంటుందని అన్నారు. జూలై మొదటి వారం వరకు ఈ కార్యక్రమం పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ మొదలు గ్రౌండ్ వరకు నిరుద్యోగ యువత ఇబ్బందులు ఎదుర్కోకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి మండలం లో ఒక యువ అధికారిని నియమించాలని ఆదేశించారు.సన్న బియ్యం పథకం పేదవారి గుండెలో శాశ్వతంగా ఉండాలనే సంకల్పం తో రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ధనిక, పేద అనే తేడా లేకుండ ఉండాలనే ఉద్దేశం తో సన్న బియ్యం పంపిణీ పథకాన్ని తీసుకు వచ్చిందని, ఈ పథకాన్ని డీలర్లు పక్కధ్బంధీగా అమలు చేయాలని, డీలర్లు ఎవ్వరు కూడా లబ్ధిదారులకు సన్న బియ్యం కాకుండా దొడ్డు బియ్యం ఇవ్వకూడదని, ప్రతి డీలరు ప్రభుత్వం ఆదేశాల మేరకు సన్న బియ్యం పంపిణీ కి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..పెట్రోల్ బంక్‌లకు సంబంధించి తహసీల్దార్‌లు స్థల సేకరణ చేపట్టాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, డిఆర్‌డిఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు నవీన్, హనుమంతు రావు, కమలాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యం

● కేరెల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ
● తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సన్నబియ్యాన్ని అందించడం జరుగుతుందని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కేరెల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ, మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా 2,48,122 రేషన్ కార్డుల ద్వారా 8,52,122 మంది లబ్ధిదారులకు చౌక ధరల దుకాణాల ద్వారా నెలకు 5,582 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 10 లక్షల మంది లబ్దిదారులకు ప్రజా పంపిణీ పథకంలో భాగంగా చౌక ధరల దుకాణాల ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 లక్షల నూతన రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.అనారోగ్యానికి గురై చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలో షాదీ ముబారక్,కళ్యాణ్ లక్ష్మి పథకంలో భాగంగా 94 మంది లబ్ధిదారులకు అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 5 లక్షల 65 వేల రూపాయల చెక్కులను 9 మంది లబ్ధిదారులకు ఆయన అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, జిల్లా పౌరసరఫరా ల అధికారి మోహన్ బాబు,తహసిల్దార్ సాజిదా బేగం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాన్ సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైస్ చైర్మన్ అశోక్, మాజీ జెడ్పిటిసి పట్లోళ్ల రాములు,స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులు ధరఖాస్తు చేసుకోవాలి

● వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చాపల శ్రీనివాస్ ముదిరాజ్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 02): రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన నిరుద్యోగ లబ్ధిదారులు ధరఖాస్తులు చేసుకోవాలని వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ఒక ప్రకటనలో కోరారు. రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులైన నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ,ఈడబ్ల్యూఎస్ కమ్యూనిటీలకి చెందిన వారై ఉండాలని అన్నారు. వ్యవసాయేతర పథకాలకు వయస్సు 21 నుండి 55 సంవత్సరాల వారు అర్హులని,అలాగే వ్యవసాయ అనుబంధ రంగాల పథకాల కోసం 21 నుండి 60 సంవత్సరాల లోపు వారు అర్హులని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారికి వార్షిక ఆదాయము రూ.1 లక్షా 50 వేయిల లోపు వుండవలేనని అన్నారు. ఈ పథకానికి దరఖాస్తు గడువు ఎప్రిల్ 14 వరకు పొడిగిందచిందని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకున్నవారు ఒరిజినల్ ధరఖాస్తును ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులు సమర్పించాలని అన్నారు.

## పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

కొడంగల్ పశువైద్యాధికారి నోహ



కొడంగల్, ఏప్రిల్ 2 (మేజర్ న్యూస్): పశువైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొడంగల్ పశువైద్యాధికారి నోహ అన్నారు. కొడంగల్ శ్రీ మహాలక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయ 45వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం బండలాగుడు పోటీలు నిర్వహించారు. జాతర స్థలంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరంలో పోటీల్లో పాల్గొనేందుకు రైతులు తీసుకొచ్చిన కాడెద్దులకు పశువైద్య సిబ్బంది చికిత్సలు నిర్వహించారు. పశువులకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్త చర్యగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులు పరమేశ్, ప్రమీల, సిబ్బంది వెంకటయ్య, శంకరయ్య, నర్సిములు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ రాయితీకి మరో నెల గడువు

● ఎంపిడివో రవిచంద్ర కుమార్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02): రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం రాయితీతో మార్చి 31 వరకు విదించిన ఎల్ఆర్ఎస్ గడువును మరో నెల రోజుల పాటు పొడిగించిందని కేశంపేట ఎంపిడివో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ ద్వారా క్రమబద్దీకరణ చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తు దారులు పలు కారణాల వల్ల దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందులు కలిగాయని, రాయితీని మరికొంత కాలం పాటు కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరారు. వీరి విజ ప్తిని పరిశీలించిన ప్రభుత్వం అదనంగా మరో నెల రోజుల పాటు రాయితీతో కూడిన క్రమబద్దీకరణకు అవకాశం కల్పించింది. ఈ మేరకు ఎల్ఆర్ఎస్ ఫీజులో 25 శాతం రాయితీతో ఏప్రిల్ 30 వరకు చెల్లించి క్రమబద్దీకరణ చే సుకునే అవకాశం ఉందన్నారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలున్నా కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించగలరని మండల ప్రజలకు సూచించారు.

## శ్రీ శివ సాయి ఇంజనీరింగ్ వర్క్ షాప్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన : బిజెయంసి కమిషనర్



గండిపేట్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02) శ్రీ శివ సాయి ఇంజనీరింగ్ వర్క్ షాప్ యజమాని నర్సింగ్ రావును అభినందించిన బిజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర.బుధవారంహైదర్ షాకోట్ గ్రామంలో శ్రీ శివ సాయి ఇంజనీరింగ్ వర్క్ షాప్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని కమిషనర్ శరత్ చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ఎండలు తీవ్రంగా ఉండడం వలన ప్రజలకు ఉపశమనం కలిగించడానికి స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు చేయడానికి అభినందించారు. స్వచ్ఛంద సంస్థలు చేసే సేవా కార్యక్రమాల్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి .యాదయ్య, కస్తూరిబాయి ట్రస్ట్ మూర్తి, కస్తూరి బాయి ట్రస్ట్ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ తనయుడు షాపూరం టింకు రెడ్డి, పూర్ణం నర్సింగ్ రావు ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ సంతోష్ ముదిరాజ్,పూలపల్లి సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో ప్రిన్సిపాల్ చెలగాటం



జిల్లేడు- చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( ఏప్రిల్.2): కోందుర్గు మండల పరిధిలోని కస్తూర్బా పాఠశాలలో ఎలుకలు 9. మంది విద్యార్థు ల ను కరువడమెంటి అని రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాల చారి అన్నారు. దీనికి బాధ్యులైన ప్రిన్సిపాల్ ను వెంటనే విధుల నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రిన్సిపాల్ బాధ్యతాయుతంగా వేవహరించల్సిన అతని నిర్లక్ష్యం గా వేవహరించినందు వల్ల అతనిని వెంబడే సస్పెండ్ చేయాలని ఆయన సంబంధిత అధికారులు స్పందించి వీధుల నుండి వెంటనే తప్పించాలని ఆయన డిమండ్ చేశారు. గతంలో కూడ ఈ దే కస్తూర్బా పాఠశాల షాద్ నగర్ లో కొనసాగింది. అప్పుడు వర్షాల కారణంగా తరగతి గదుల్లో వర్షపు నీరు వచ్చి చేరు తే విద్యార్థులు పడరాని అవస్థలు పడ్డారు అని ఆయన అన్నారు. ఏదిఏమైనా అధికారులు స్పందించి వీధుల నుండి వెంటనే తప్పించాలని భూపాల్ చారి కోరారు.

# సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ సేవలు స్ఫూర్తి దాయకం

● వెంకట నర్సయ్య ● సర్దార్ సర్వాయీ పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయీ పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు బుధవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన జిల్లా కల్లు గీత కార్మికుల సంఘం అధ్యక్షుడు వి. వెంకట నర్సయ్య మాట్లాడుతూ, బహుజనులకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ప్రశంసించారు. పాపన్న బాటలో బహుజనులు ముందుకు సాగాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి జేవీల్బీ హరి ప్రియ, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎల్. రామ్మోహన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి టి. ఝాన్సీ రాణి, జిల్లా ఎస్.సి. డెవలప్మెంట్ ఆఫీసర్ జి. వినోద్ కుమార్, డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీసర్ వి. వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.అలాగే, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు, ప్రతినిధులు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయ సిబ్బంది హాజరై, సర్దార్ సర్వాయీ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి, నివాళులు అర్పించారు.నేడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు:అదే విధంగా, ఏప్రిల్ 3, గురువారం ఉదయం 11:00 గంటలకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, కురుమ కుల సంఘాల నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు హాజరై వేడుకను విజయవంతం చేయాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి టి. ఝాన్సీ రాణి కోరారు.



# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



పెద్దనందిగామలో సన్న బియ్యం పంపిణీతో అధికారులు, నాయకులు

కొడంగల్, ఏప్రిల్ 2 (మేజర్ న్యూస్): పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్ముఖ్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం కొడంగల్ పట్టణంలోని రేషన్ దుకాణాల్లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ భారతదేశ చరిత్రలో చారిత్రాత్మకమమైందన్నారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ జగదీశ్వర్రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్గుప్త, టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, యూత్ కాంగ్రెస్ జాతీయ కో ఆర్డినేటర్ కృష్ణంరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్ఖాన్, కృష్ణంరాజు, జీ.రాము తదితరులు పాల్గొన్నారు.



రుద్రారం, పెద్దనందిగామలో సన్న బియ్యం పంపిణీ

కొడంగల్ మండలంలోని రుద్రారం, పెద్ద నందిగామ గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీని అధికారులు, నాయకులు ప్రారంభించారు. లబ్ధిదారులకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్యగౌడ్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్రెడ్డి, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, లింగంచంద్రప్ప, ప్రకాశ్రాజ్, ఎండీ.ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో అభివృద్ధి...

● ఉదండాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు

తాండూరు రూరల్,మేజర్ న్యూస్(ఏప్రిల్ 02):తాండూరు మండలం ఉద్దండాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులు కొనసాగుతున్నా యని కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గౌసోద్దీన్, నాయకులు లక్ష్మయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శివరాజులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం మారు మూల ప్రాంతాలను సైతం అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కృషి చేయడం అభినందనీయమన్నారు. రూ 10 లక్షల రూపాయలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులు నాణ్యతతో నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారం ఎప్పటికి మరవలేమని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ఎన్ని నిధులైన విడుదల చేస్తారనే నమ్మకం మాకు ఉందని చెప్పారు. గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనులకు మా గ్రామస్తుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కుర్వ గోపాల్, ఆంజనేయులు, అబ్దుల్ రహీం, అమీన్ సాబ్,సికిందర్, తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు వేస్తున్న దృశ్యం.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు...

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):
కుల్కచర్ల మండల కేంద్రంలోని గౌడ సంఘం మండల అధ్యక్షుడు మాలే కృష్ణయ్య గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ... బహుజనుల అభ్యున్నతి కోసం పాపన్న గౌడ్ చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, రాములు గౌడ్, శివకుమార్ గౌడ్, అశోక్ గౌడ్, నారాయణ గౌడ్, విజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## గోపాల్పూర్లో ముగిసిన పౌరాణిక నాటకం

● రూ.11 వేలు అందచేసిన మాజీ వైస్ ఎంపీపీ రుద్రారం గోపాల్రెడ్డి



పెద్దేముల్ మండల గోపాల్పూర్ గ్రామంలో పౌరాణిక నాటక ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

పెద్దేముల్, మేజర్న్యూస్(మార్చి 02): మూడు రోజుల పాటు జరిగిన పౌరాణిక నాటకం మంగళవారం రాత్రి ప్రారంభమై బుదవారం ఉదయం ముగిసింది. గ్రామాలల్లో ఇలాంటి నాటకాలు సమాజానికి స్ఫూర్తిని పెంపోదిస్తాయని పెద్దేముల్ మండల మాజీ వైస్ ఎంపీపీ గోపాల్రెడ్డి, గోపాల్పూర్ బీఆర్ఎస్ సీనీయర్ నాయకుడు మాదారం సంజీవరెడ్డి అన్నారు. గ్రామీణ ప్రాంతాలల్లో నాటకాలు ఎంతో ప్రజలను ఆకట్టుకుంటాయన్నారు. రుద్రారం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ గోపాల్రెడ్డి నాటక బృందానికి రూ. 11 వేల నగదును వారికి అందచేశారు. అనంతరం గోపాల్పూర్ గ్రామ ప్రజలు, కళాకారులు, భజన మండలి భక్తులు నాయకులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్రెడ్డి, చంద్రశేఖర్, రాంరెడ్డి,జైపాల్ రెడ్డితో పాటు తదితరులు పాల్గోన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీస్లు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని పోలీస్ శాఖ అధికారులు అన్నారు. కుల్కచర్ల మండల కేంద్రంలోని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అత్యవసర సమయాలలో టోల్ఫ్రీ నంబర్ 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ మెయిల్, వాట్సప్ల ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్సను క్లిక్ చేస్తే, మీ మొబైల్లోని డేటా మొత్తం సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి పోతుందని హెచ్చరించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో జరిగే నష్టాలు, పోక్సో కేసుల పర్యవసానాలు, సీసీ కెమెరాల ఉపయోగాలు, రైతులు భూమిని తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే సమయంలో మోసపోకుండా ఉండేందుకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై అవహగాహన కల్పించారు.

## నేడు తాండూరు సెగ్మెంట్లో వివిధప్రోగ్రామ్సలల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే: సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం

## తాండూరు ఎమ్మెల్యే మనోహర్రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నేడు గురువారం నాడు తాండూరు నియోజకవర్గం లోని పలు చోట్ల ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమలల్లో పాల్గొ న న ు న్నార ు. ముఖ్యంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కు శ్రీకారం చుట్టనున్నారు. ముందుగా తాండూరు టౌన్ లోని రాజీవ్ కాలనీ వార్డు నెంబర్ 8,పాత తాండూరు లోని వార్డు నెంబర్ 17లో ఉదయం పూట సన్న బియ్యం పంపిణీ చేయనున్నారు. తర్వాత తాండూరు మండలం లోని గౌతపూర్, మండల కేంద్రమైన పెద్దేముల్ తో పాటు జనగామ గ్రామంలో బియ్యం పంపిణీ చేయనున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రతినిధులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీటి తో పాటు మరి కొన్ని కార్యక్రమలల్లో పాల్గొననున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలల్లో వివిధ శాఖ ల అధికారులు, పార్టీ శ్రేణులు పాల్గొనాలి అని వారు పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి

## – ప్రముఖ వక్తలు డాక్టర్ దయానందస్వామి, భాస్కరయోగి





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 2) ః ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని ప్రముఖ వక్తలు డాక్టర్ దయానందస్వామి, భాస్కరయోగి అన్నారు. మండల పరిధిలోని గొల్లగూడ గ్రామంలో జరుగుతున్న సచ్చిదనంద సాయన్నార్యుల 51వ వార్షికోత్సవం, శ్రీసాందీప అచల ఋషి పరిపూర్ణ గురుమందిర్ వార్షికోత్సవం కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి గురుమందిరంలో గురుమందిర వ్యవస్థాపకులు దయానంద నాగుల వెంకటేశం రాజయోగి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు భక్తిమార్గంలో నడవాలని సూచించారు. భక్తిమార్గంతో ముక్తిలభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలన్నారు. సామాజికసేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని సూచించారు. ఆధ్యాత్మికతో మానసిక ప్రశాంతత ప్రాప్తిస్తుందన్నారు. ప్రతిరోజు భగవంతుని స్మరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వివేకానంద యాదం రమణ, సచ్చిదానంద వెంకట్‌రెడ్డి, పూర్ణానంద రాగాల నాగేశ్వరరావు, దయానంద వటపత్ర శాయి, సమరసనంద తిరుపతయ్య, బండి చక్రపాణి, మొండివాగు చెన్నయ్య, బండారు రాజేంద్రప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్‌రెడ్డి, నిర్వాహకులు శంకర్‌గురుప్రసాద్, ఆరాధనదేవి, శివకుమార్, శిష బృందం, భక్తులు తదితరులు ఉన్నారు.

# ప్రతి పేదవారి ఇంటికి సన్న బియ్యం

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):ప్రతి పేదవారి ఇంటికి సన్న బియ్యం చేరాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మసున రవికుమార్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం జల్ పల్లి, శ్రీరామ కాలనీ పరిధిలో గల పౌర సరఫరా దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రతి పేదవారి ఇంటికి సన్న బియ్యం అందాలని, పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న గొప్ప ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న పేద, మధ్యతరగతి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రజలందరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తూ, అందుకు ఎన్ని కోట్లు ఖర్చైనా ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏ ఒక్కనాడు కూడా పేదలకు సన్న బియ్యం అందించలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవారి ఇంట పండగ జరగాలన్న ఆలోచనతో ఈ పథకాన్ని ప్రారంభించారని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నవీన్ గౌడ్, బాబు, మల్లికార్జున్, బాలాజీ బిరదర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఆనంద్, మేకల ప్రేమలత, గద్దె మంజుల, ఖడ్గం శ్రీహరి, మధుసూదన్ రెడ్డి, సట్లపల్లి వెంకటేష్, బొజ్జ రమేష్, చల్లంగుల రాజు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## –టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు ప్రకాష్‌గౌడ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్( ఏప్రిల్ 2) ః సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ ఆశయ సాధనకు కృషి చేయాలని టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు ప్రకాష్‌గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ 315వ వర్ధంతిని పురస్కరించుకుని చేవెళ్లలో సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..... బహుజన ఆత్మగౌరవానికి, ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ప్రతీకగా నిలిచారని, సబ్బండ వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చున్నారు. సర్దార్ సర్వాయి పాపన్న జీవితాన్ని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, చేవెళ్ల మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బాలయ్య, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్దన్, యువనాయకులు సాయికిరణ్‌గౌడ్, సాయివంశీగౌడ్, అంజన్‌గౌడ్, నరసింహులుగౌడ్ తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి



శంకరపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 2)రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శంకర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శంకర్పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకరపల్లి పట్టణ కేంద్రంలోని గణేష్ నగర్ కాలనీలో కూలి పని చేసుకుంటూ నివాసం ఉంటున్న వడ్డే లక్ష్మమ్మ (70) మంగళవారం రోజున సాయంత్రం 6 గంటల సమయంలో శంకర్పల్లి హైదరాబాద్ రోడ్డులో గల చేపల మార్కెట్ వద్ద రోడ్డు దాటుతుండగా, అదే సమయంలో శంకర్పల్లి నుండి హైదరాబాద్ వైపు అతి వివేగంగా వస్తున్న బొలెరో జీప్(%ూ్రా 28ఱు% 5327) ఢీకొని లక్ష్మమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే చుట్టుపక్కల వారు ఆమెను చికిత్స కోసం శంకరపల్లి లోని గాయత్రి ఆసుపత్రికి తీసుకెళ్లగా, ఆసుపత్రి డ్యూటీ డాక్టర్ ఆమెను పరీక్షించి అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. బొలెరో జీపు అజాగ్రత్తతోనే లక్ష్మమ్మ చనిపోయిందని స్థానికులు తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు శంకరపల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన గణపతి చించోలే



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే సన్నబియ్యం పథకం ప్రారంభమైందని శ్రీరామ కాలనీ బిజెపి నాయకులు గణపతి చించోలే పేర్కొన్నారు. ఈ మేరకు శ్రీరామ కాలనీలో గల రేషన్ దుకాణంలో మంగళవారం తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం సరఫరా చేశారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో అందిస్తున్న సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం తమ ఖాతాల్లో వేసుకోవడం విడ్డూరంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగన్నాథ్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.

# గృహిణి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):గృహిణి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో నివాసముండే దస్తగిరి మాణిక్ రెడ్డి 13 సంవత్సరాల క్రితం సువర్ణ రెడ్డి (28) అనే మహిళను వివాహం చేసుకున్నాడు. వివాహం అనంతరం వారికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. గత నెల 30న రాత్రి 10 గంటలకు కుటుంబ సభ్యులతో ఇంట్లో పడుకున్నారు. మరుసటి రోజు ఉదయం 5:30 గంటలకు అతని భార్య నిద్ర లేచి గేట్ తాళం ఇవ్వమని తన భర్తను అడిగింది. అయితే పిల్లలకు స్కూల్ లేదు కాబట్టి వచ్చి పడుకో అని చెప్పడంతో ఇద్దరి మధ్య గొడవ ఏర్పడింది. కొద్దిసేపటి తర్వాత మాణిక్ రెడ్డి అతని భార్యకు తాళం ఇచ్చి పడుకున్నాడు. అనంతరం నిద్రలేచి చూడగా తన భార్య ఇంట్లో కనిపించలేదని గమనించాడు. అతని భార్య సువర్ణ రెడ్డి గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో ఉన్న బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. అయితే గతంలో అతని భార్య ఇంట్లో సమాచారం ఇవ్వకుండా వెళ్లి తర్వాత తిరిగి వచ్చిందని, దస్తగిరి మాణిక్ రెడ్డి పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# విశారదన్ నుండి నాకు ప్రమాదం ఉంది

## – బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షుడు సొంటె శ్రీనివాస్ – శంషాబాద్ డిసిపికి ఫిర్యాదు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02): ధర్మ సమాజ్ పార్టీ అది నాయకుడు చెరుకుపల్లి విశారదన్‌తో పాటు అతని అనుచరుల నుండి తనకు ప్రమాదం పొంచి ఉందని బీఎస్పీ షాద్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు సొంటె శ్రీనివాస్ డిసిపికి లిఖిత పూర్వక ఫిర్యాదు చేశాడు. బుధవారం శంషాబాద్ డిసిపిని కలిసిన శ్రీనివాస్ ఫిర్యాదు చేసి తనకు రక్షణ కలిపించాలని కోరారు. గతంలో ఐదేళ్ల పాటుగా విశారదన్‌తో కలిసి దళిత శక్తి ప్రోగ్రామ్‌లో పని చేశానని, ఆ సమయంలో విశారదన్ వ్యవహారం నచ్చక విభేదాలు వచ్చాయని ఫిర్యాదులో పేర్కోన్నారు. ఉద్యమం నుండి బయటకు పంపించేందుకు విశారదన్ తనపై ఎన్నో తప్పుడు ఆరోపణలు చేశాడని, అందుకు గాను సామాజిక మాద్యమాలే వే దికగా, టివి చానెళ్ల ఇంటర్వ్యూలలో సాక్షాలతో విశారదన్ ను ప్రశ్నించినందుకు తనపై కక్ష్యతో బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కోన్నారు. తనభందువులతో పాటు స్నేహితులకు విశారదన్ అనుచరులు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని, వారి నుండి రక్షణ కల్పించాలని కోరారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన పుల్‌మద్ది గ్రామ రైతులు



స్పీకర్‌కు వినతి పత్రం అందజేస్తున్న పులుమద్ది గ్రామస్తులు.

వికారాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): ఎన్నో ఏండ్లుగా సాగు చేసుకుంటూ, జీవనం సాగిస్తున్న భూమికి పట్టాలు ఇప్పించాలని పుల్ మద్ది రైతులు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరారు. హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మంగళవారం వికారాబాద్ మండల పుల్ మద్ది గ్రామ రైతులు కలిసి భూ సమస్యలు పరిష్కరించాలని విన్నతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ... ఎన్నో ఏండ్లుగా రైతులు సాగు చేసుకుంటున్న భూమిలో ఫారెస్ట్ అధికారులు వచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఏ ప్రభుత్వం వచ్చిన ఆ మంత్రి వర్గంలో ఉన్న అటవీ శాఖ మంత్రిని కలిసి తమ బాధను విన్నవిస్తే అప్పటి వరకే అధికారుల నుంచి రైతులకు ఒత్తిడి తగ్గుతుందన్నారు.

1985 కు ముందు ఈ భూమి ప్రభుత్వ భూమిగా ఉండేదని,కానీ 1985 తరువాత ఫారెస్ట్ భూమి అంటూ ఫారెస్ట్ అధికారులు వేధింపులకు పాల్పడుతున్నారని తెలియజేశారు.ఈ సాగు చేస్తున్న భూమి 200 ఎకరాలు ఉందని,దానిలో సాగు చేస్తుంది బిసి,ఎస్సి వర్గాలకు చెందిన దాదాపు 100 మంది రైతులు ఉన్నారని చెప్పారు.కొందరు రైతులకు పట్టాలు కూడా ఉన్నాయని,కొందరికి గతంలో భూమికి శిస్తూ కట్టిన రశీదులు ఉన్నాయని వివరించారు.తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు విన్నవించారు.స్పీకర్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.స్పీకర్ ను కలిసిన వారిలో రైతులు శ్యామ్, సుదర్శన్, అంజయ్య, లక్ష్మణ్, దానయ్య, బిచ్చయ్య, నర్సింహులు, భుజంగం తదితరులు ఉన్నారు.

# హత్యాయత్నం కేసులో 5 మంది రిమాండ్...



● పరిగి ఎస్సై సంతోష్ కుమార్

పరిగి,మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): హత్యాయత్నం కేసులో 5 మంది నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పరిగి ఎస్సై సంతోష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిగి మండలం బసిరెడ్డిపల్లి గ్రామంలో మార్చి నెల 23 వ తేదీనా యాదవ కులానికి చెందిన దాయాదులు భూతగాదాల విషయంల్లో రెండు వర్గాలుగా విడిపోయి విచక్షణ రహితంగా ఒకరినొకరు కొట్టుకున్నారని తెలిపారు. కొమ్మిరే సత్యనారాయణ మరియు తన అన్నదమ్ములు వెంకటేష్, ప్రవీణ్, ఆనంద్, శంకర్ లు ఐదుగురు కలిసి హరియర్ కారుతో అవతలి వర్గాల వారిని హత్య చేయాలనే ఉద్దేశ్యంతో మెయిన్ రోడ్డుపై కారును స్పీడ్ గా నడిపిస్తూ ఇద్దరు వ్యక్తుల మీదికి ఎక్కించారని ఈ ఘటనలో ఇద్దరి వ్యక్తులకు కాళ్లు విరిగాయని పేర్కొన్నారు. ఇట్టి ఘటనలో రెండు వర్గాల వారు సినిమా పక్కి తరహాలో ఒకరినొకరు కొట్టుకొని విధ్వంసం సృష్టించారని ఇట్టి ఘటన పై కొమిరేసత్యనారాయణ, వెంకటేశు, ప్రవీణ్ శంకర్, లపై అత్యాయత్నం కేసు నమోదు చేసి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేసి అనంతరం నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. గొడవకు ఇద్దరి మధ్య ఉన్న భూతగాదాలు మరియు పరస్పర వనస్పరదాలు ఉన్నందువలనే పాత కక్షలు మనసులో పెట్టుకొని గొడవపడినట్లు తెలిసిందని ఇట్టి సంఘటనలో , కొమిరే ప్రశాంత్ క సాహితేజ్ శంకర్ పాండు మరికొంతమందికి గాయాలు కావడం జరిగిందన్నారు. ప్రశాంత్ ఫిర్యాదు కొరకు కేసు నమోదు చేసి నిందితులైన సత్యనారాయణ వెంకటేష్ ప్రవీణ్ శేఖర్ మరియు ఆనంద్ లను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించే చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై సంతోష్ కుమార్ హెచ్చరించారు.

# భవిష్యా వెల్ విషర్ హాస్పిటల్‌పై కఠిన చర్యలు

● రూ. 5 లక్షల జరిమానా, 60 రోజుల సస్పెన్షన్



ఆసుపత్రిని సీజ్ చేసిన అధికారులు.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): అనధికార వైద్య సేవలపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గట్టి నిఘా పెట్టారు. చెంగిచెర్లలోని భవిష్యా వెల్ విషర్ హాస్పిటల్ అనేక నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్నట్లు గుర్తించి, కఠిన చర్యలు చేపట్టారు. అర్హత లేని సిబ్బంది, మెడికల్ డైరెక్టర్ లేకపోవడం, అధిక శక్తి మందుల తప్పుడు వినియోగం, అనధికార వైద్య చికిత్సలు వంటి తీవ్రమైన అక్రమ కార్యకలాపాలను గుర్తించి, హాస్పిటల్‌పై కఠిన చర్యలు తీసుకున్నారు. బుధవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరీ నేతృత్వంలో, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. గీతా, అసిస్టెంట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. వినోద్, రెవిన్యూ మరియు పోలీసు అధికారులు హాస్పిటల్‌లో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అనేక అవకతవకలు బయటపడడంతో, హాస్పిటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాల్సి వచ్చింది.

**అధికారుల కఠిన చర్యలు:** రూ. 5,00,000 జరిమానా విధింపు, 60 రోజుల పాటు హాస్పిటల్ రిజిస్ట్రేషన్ సస్పెన్షన్, హాస్పిటల్ మేనేజ్మెంట్‌పై క్రిమినల్ కేసులు నమోదు, హాస్పిటల్ ప్రాంగణాన్ని స్వాధీనం చేసుకుని, వైద్య పరికరాలు, డయాగ్నోస్టిక్ ఉపకరణాలు జప్తు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్లు డా. ఉమా గౌరీ తెలిపారు. ప్రజలు అనధికార వైద్య సేవల బారిన పడకుండా ఉండేందుకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ ఘటన అనధికార ఆసుపత్రులకు గుణపాఠంగా మారనుంది!

# ఆకట్టుకున్న బండలాగుడు పోటీలు



కొడంగల్, ఏప్రిల్ 2 (మేజర్ న్యూస్): కొడంగల్ శ్రీ మహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి 45వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన బండలాగుడు పోటీలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో 32 ఎడ్ల జతలు పాల్గొనగా కొడంగల్ పట్టణానికి చెందిన దండ్ల భీములు ప్రథమ స్థానంలో నిలవగా పోచమ్మ తండా మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్ 25 తులాల వెండి కడియాన్ని బహుమతిగా అందించారు.

# సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల ప్రతిభ



సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న నవీన ఆదర్శ విద్యార్థులు

కొడంగల్, ఏప్రిల్ 2 (మేజర్ న్యూస్): కొడంగల్ శ్రీ వేంకటేశ్వరస్వామి 45వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఆలయ ఆవరణలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో స్థానిక నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను, పాఠశాల యజమాన్యాన్ని ఆలయ కమిటీ సభ్యులు, స్పాన్సర్లు మెమెంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్, వ్యవస్థాపకులు డి.లక్ష్మీవెంకటయ్య, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వీధి నాటకానికి హాజరైన కెయస్.ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02): గ్రామాల్లో అంతరించి పోతున్న వీధి నాటకాలకు కళాకారులు జీవం పోస్తున్నారని కెఎస్ఆర్ ట్రస్టు చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి అన్నారు. దోమ మండలపరిధిలో ని ఊటుపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి భజన భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి మహత్యం వీధి నాటకానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామాల్లో నాటకాలు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. వీధి నాటకానికి తనవంతుగా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బొంగు మల్లేశం, బీసీ సంక్షేమ అధ్యక్షులు మేకల గోవర్దన్,ఊటుపల్లి మాజీ సర్పంచ్ నర్సింలు, బోయిని జంగయ్య, బండి ఎల్లయ్య, కావాలి నారాయణ సత్యనారాయణ, అనంతయ్య, జగన్, నాగర్జున్, గోపాల్, గుగ్గిల మల్లేష్, బంటు శివయ్య, కె. వెంకటయ్య, మంగలి శ్రీశైలం, నర్సింలు, నారాయణ, అశోక్, కృష్ణయ్య, పాత్రధారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తాండూరు వ్యవసాయ మార్కెట్‌లో కొత్త కొనుగోళ్లు ప్రారంభం

● పాల్గొన్న చైర్మన్ బాల్ రెడ్డి, వ్యాపారస్థులు



తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): తాండూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం నాడు కొత్త ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించారు. కొన్నేళ్ల నుండి ప్రతి ఏటా ఉగాది పండుగ తర్వాత ఈ మార్కెట్ లో ముహూర్తపు బిట్లు నిర్వహించడం ఆనవయితీగా వస్తుంది. ఇందులో భాగంగానే ఇప్పుడు ఉగాది తర్వాత మొదటి పనిదినం రోజు ఈ బిట్లు ప్రారంభం చేశారు. మార్కెట్ చైర్మన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ బిట్లను ప్రారంభం చేశారు మార్కెట్ కమిటీ అధికారుల సమక్షంలో కందులకు క్వింటల్ కు 7400నుండి 7800వరకు ధర పలికింది పసుపుకు 18900ల ధర పలికింది. ఈ సందర్భంగా చైర్మన్ బాల్ రెడ్డి మాట్లాడుతూ తాండూరు మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం అందరం కృషి చేద్దాం అని అన్నారు. మార్కెట్ కు అన్నీ రకాల ధాన్యం అధికంగా వచ్చే విధంగా ముందుకు సాగుదాం అని బాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి పటేల్ కిరణ్, వ్యాపారాలు బంటారాం సుధాకర్, పటేల్ రాంరెడ్డి, రాధకృష్ణ, దామోదర్, పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నదానం



శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02): తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఉప్పరపల్లి పెద్దమ్మతల్లి ఆలయంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అహ్మద్ గూడ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు బోయిని రాజు ముదిరాజ్ ధర్మపత్ని వెన్నెల, సాయి శంకర్ ధర్మపత్ని అక్షయ్య దంపతులు బుధవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సమీప గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని అన్నప్రసాదని స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్న ప్రసాద వితరణ చేసిన దంపతులనుసన్మానించారు.

# బాలాపూర్‌లో 24 గంటలు బెల్ట్ షాపులు అందుబాటులో మద్యం

**★గాలిలో కలుస్తున్న ప్రాణాలు ఇప్పటికే వంద మంది వరకు మృతి**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 02): బాలాపూర్లో 24 గంటలు బెల్ట్ షాపులు అందుబాటులో మద్యం, గాలిలో కలుస్తున్న ప్రాణాలు ఇప్పటికే సుమారు వంద మంది మృతి చెందారని బి ఎం సి మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. గణేష్ లడ్డూ వేలల్లో వినాయక నవరాత్రి ఉత్సవాల నిర్వహణలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా దేశ విదేశాలలో విశేష ప్రాచుర్యం పొందిన హైదరాబాద్ నగర శివారులోని బాలాపూర్ గ్రామంలో బెల్ట్ షాపులపై గ్రామస్తులు పార్టీలకతీతంగా బడంగ్పేట్ మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ సమరభేరి మ్రోగించారు. గడిచిన కొన్ని సంవత్సరాలుగా ఈ గ్రామంలో యదేచ్ఛగా రాత్రింబవళ్లు బెల్ట్ షాపుల ద్వారా మద్యం అందుబాటులో ఉండడం పేద సామాన్య మధ్యతరగతి ప్రజల కుటుంబాలకు శాపంగా మారిందినీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే బెల్టు షాపులో పుణ్యాన వేళపాల లేకుండా తాగుడుకు బానిసలైయి గ్రామంలో దాదాపు 100 మంది వరకు చనిపోవడం విషాదకరమన్నారు. 8,10 బెల్ట్ షాపుల్లో రౌండ్ ది క్లాక్ అంటే 24 గంటల పాటు మద్యం లభించడం దానికి బానిసలైన వారి కుటుంబాలకు శాపంగా మారింది. ఈ మహమ్మారి వల్ల చనిపోయిన వారిలో అత్యధికలు కూలీనాలీ పనులు చేసుకునే పేదలు చిన్నపాటి ఉద్యోగాలు చేసే సామాన్య మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారితో పాటు ఇతర సామాజిక కులాల వారు కూడ ఉండడం గమనార్హం. ఇటీవల కాలంలో మద్యం మహమ్మారికి వరుసగా కొంతమంది బలి అవ్వడంతో గ్రామంలో కలకలం రేగిందన్నారు. దీనితో అందరి దృష్టి మద్యం దానిని అమ్మే బెల్ట్ షాపుల పైకి వెళ్ళింది. దీనిపై సామాజిక దృక్పథం ఉన్న కొందరు స్పందించి గ్రామంలో బెల్ట్ షాపులకు కళ్లెం వేయాలని నిర్ణయానికి వచ్చారనీ శేఖర్ అన్నారు.సమావేశమైన అఖిలపక్ష నేతలు గ్రామ ముఖ్యులు ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్తలు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, నవారు శ్రీనివాసరెడ్డి, ఆధ్వర్యంలో అఖిలపక్ష నేతలు గ్రామ ముఖ్యులతో రాజకీయాలకు అతీతంగా కులాలకు అతీతంగా ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బెల్ట్ షాపుల వల్ల ఆగమవుతున్న కుటుంబాలు చనిపోతున్న వారి విషయమై ఆందోళన వ్యక్తం అయ్యాయి. ఇదే కాకుండా విపరీతంగా మద్యం, గంజాయి తీసుకోవడం వల్ల వాయి వరుసలు లేకుండా అత్యాచారాలు చేసే స్థాయికి కారణాలవుతున్నాయన్నారు. మహబూబ్నగర్లో జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చిందన్నారు. బడంగ్ పేట కార్పొరేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో కూడా బాలాపూర్ గ్రామంలో ఏకీగ్రీవంగా తీర్మానం చేసి బెల్ట్ షాపులను గంజాయి లేకుండా అన్ని పార్టీలకు అతీతంగా అన్ని కులాలకు ప్రత్యేకంగా నిర్ణయం తీసుకోవాలి బడంగ్పేట్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్ విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.పి ఎస్, ఎక్సైజ్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. బాలాపూర్ గ్రామంలో నడుస్తున్న బెల్ట్ షాపులపై స్థానిక బాలాపూర్ పోలీస్ స్టేషన్లో అదేవిధంగా సంబంధిత ఎక్సైజ్ స్టేషన్లో ఫిర్యాదులు చేయాలని సమావేశంలో అఖిలపక్ష నాయకులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు స్వచ్ఛందంగా బంధు చేయని బెల్ట్ షాపులపై దాడులు చేసి తిరిగి షాపులు నడవకుండా చెయ్యాలని వారంతా ముక్తకంఠంతో నిర్ణయించారు. ఇక ఏ ఒక్కరు బెల్ట్ షాపుల వల్ల నష్టపోవద్దు అనే దానిపై అందరూ ఒకే తాటిపైకి వచ్చి భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించారు. ఈ కీలక సమావేశంలో బాలాపూర్ గ్రామానికి చెందిన బడంగ్పేట్ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగురింత నరసింహారెడ్డి కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి పెంటారెడ్డి, మాజీ చైర్మన్ కొలన్ శంకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, బండారి మనోహర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు రఘునందన చారి, ముఖ్య నేతలు వంగేటి లక్ష్మారెడ్డి కళ్లెం ఎల్లారెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, కళ్లెం మల్లారెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, రావుల మల్లేష్, అంతా బాలరాజు, మేకల సంజీవ, జోరుల ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ బుర్ర రవి తిమ్మని గిరిష్, తుల్లా నరిహరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సహకారంతోనే సన్నబియ్యం

**సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన బిజెపి నాయకులు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పథకంలో కేంద్రం వాట ఎంతుందో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని జల్ పల్లి బిజెపి అధ్యక్షులు కపిల్ గౌడ్, స్థానిక బిజెపి మాజీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ పౌర సరఫరా దుకాణంలో మంగళవారం ప్రారంభమైన సన్న బియ్యం పథకాన్ని బిజెపి నాయకులతో కలిసి తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం అందిస్తున్న రేషన్ సన్న బియ్యానికి కేంద్ర ప్రభుత్వం పదివేల కోట్లకు పైగా సబ్సిడీ అందిస్తుందని గుర్తు చేశారు. దేశ ప్రజల కోసం బిజెపి నరేంద్ర మోది గరీబ్ కళ్యాణ్ యోజన పథకం కింద రాష్ట్రానికి నిధులు అందిస్తుంటే, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని విస్మరించి, ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలలో కేంద్ర ప్రభుత్వం బిజెపి కూడా 56% సబ్సిడీ ప్రజలకు అందిస్తుందని, ఇది రాష్ట్ర ప్రజలు గ్రహించాలని బిజెపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మనోజ్, శివ, బబ్లు, మల్ రెడ్డి, మారుతి, బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి అభివృద్ధికి కృషి చేయాలి

**★భూపాల్ గౌడ్‌ను కలిసిన జల్‌పల్లి బిజెపి నాయకులు**




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):రంగారెడ్డి జిల్లాలో బిజెపి అభివృద్ధి చెందే విధంగా తమ వంతు కృషి చేయాలని పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ను జల్ పల్లి బిజెపి నాయకులు కపిల్ గౌడ్, శ్రీధర్ గౌడ్ కోరారు. ఈ మేరకు మంగళవారం జల్ పల్లి బిజెపి అధ్యక్షులు కపిల్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు శాంత్ కుమార్, బీజేవైఎం నాయకులతో కలిసి రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన పంతంగి రాజు భూపాల్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రంగారెడ్డి జిల్లాలో బిజెపి అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయనను కోరారు. రంగారెడ్డి జిల్లాలో బిజెపి బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త శ్రమించి, రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగిరేల కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ బీజేపీ ప్రధాన కార్యదర్శి మనోజ్, బీజేవైఎం అధ్యక్షులు పెబ్బేటి నాగార్జున, రంగారెడ్డి జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు హరికృష్ణ, బీజేవైఎం కార్యదర్శి శివ, మల్ రెడ్డి, మనోజ్ కుమార్, కిట్టు, సురేష్, బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# సింగిల్‌విండో మాజీ చైర్మన్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 02): మాడ్గుల మండల సింగిల్‌విండో మాజీ చైర్మన్ బొజ్జ మోహన్‌రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని హైద్రాబాద్ ఈదులగంటి రాంరెడ్డి గార్డెన్స్‌లో బుధవారం నిర్వహించినట్లు సుద్ధపల్లి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ ఎస్సీసెల్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గ్యార నర్సింహ్మా తెలిపారు. ఈ కార్యక్రమానికి మాడ్గుల మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై సింగిల్‌విండో మాజీ చైర్మన్‌కు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించినట్లు ఆయన వివరించారు. ఈమేరకు బొజ్జ మోహన్‌రెడ్డి కాంగ్రెస్ నేతగా, సింగిల్‌విండో చైర్మన్‌గా మండల ప్రజలకు అందించిన సేవలను కాంగ్రెస్ అగ్రనాయకులు వివరించారని గ్యార నర్సింహ్మా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులతో పాటు రేవంత్‌మిత్రమండలి జిల్లా అధ్యక్షులు జింకల భాస్కర్,వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు గడ్డం జగన్, వర్కాల నాగరాజు త దితరులు పాల్గొన్నారని కాంగ్రెస్ ఎస్సీసెల్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గ్యార నర్సింహ్మా తెలిపారు.

# ప్రశ్నించే గొంతుకను పోలీసులచే నొక్కిస్తరా

**- ఎల్ ఎచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు రామ్ చరణ్ నాయక్**

జిల్లేడు–. చౌదరి గూడెం మేజర్ న్యూస్.( ఏప్రిల్.2):. సెంట్రల్ యూనివర్సిటి భూములను రక్షించండి అని. ఎల్ ఎచ్ పి ఎస్ అధ్యక్షుడు రామ్ చరణ్ నాయక్ ఆధ్వర్యములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడి రాష్ట్ర పిలుపు మేరకు వెళ్ళుటకు సిద్ధం చేసుకున్న తన ను. బుధ వారము నాడు తండాలో ముందస్తు అరెస్టులు చేసినట్లు మీడియా ఓ ప్రకటనలో తెలిపారు. యూనివ్సిటీ భూములు ఎవ్వరికీ అన్యక్రంతం చేయ వదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యూనివర్సిటీ భూములను ముమ్మాటికీ వేలం వేయవద్దని ఆయన కోరారు.

# గ్రామ పంచాయతీ వర్కర్ క్రిష్ణకి రెండు లక్షల భీమా ఇవ్వాలి






శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02) : శంషాబాద్ మండల్ పాలమాకుల్ గ్రామపంచాయతీ వర్కర్గా పనిచేస్తున్న కృష్ణ అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో పాల్మాకుల గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గత 20 సంవత్సరాలుగా ఇస్తున్న ఆ భీమా సౌకర్యం ఇప్పుడున్న అధికారులు మాకు తెలియదు అంటున్నారు కాబట్టి పాలమాకులు గ్రామపంచాయతీ సెక్రటరీ, బిల్ కలెక్టర్ ఎమ్మార్వో వీలు మాకు తెలియదు అంటున్నారు. కాబట్టి అక్కడ ధర్నా నిర్వహించారు.ఘటనా స్థలాన్ని ఎమ్మార్వో సందర్శించి రేపు 3 గంటలకు మీ సమస్య పరిష్కారం చేస్తానని పాలమాకులు ప్రజల ముందు హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజలు శాంతియుతంగా ధర్నా ముగించారు. చనిపోయిన కృష్ణకు రెండు లక్షలు ఇన్సూరెన్స్ ఉన్నందున అది ఇవ్వాలని డిమాండ్ చేశారు. రేపు సమస్య పరిష్కారిస్తామని ఎమ్మార్వో గ్రామ ప్రజల ముందు హామీ ఇవ్వడంతోపాటు సీఐటీయూ శంషాబాద్ నాయకులు మండల గ్రామ పంచాయతీ అధ్యక్షుడు జగ్గల సామెల్ ధర్నాను విరమించారు.

# సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలినీ కమిషనర్‌కు వినతి



బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 02): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సాయి చైతన్య కాలనీలో సెల్ టవర్ నిర్మాణాన్ని నిలిపివేయాలని కమిషనర్ సరస్వతికి వినతి అందజేశారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని శ్రీకృష్ణ కాలనీకి అతి దగ్గర్లో ఉన్న సాయి చైతన్య కాలనీలో సెల్ఫోన్ టవర్ వల్ల అనేక దృశ్య ప్రభావిత కారణాలు మా కాలనీవాసులపై ఏర్పడే ప్రభావం ఉంటుందని సాయి చైతన్య కాలనీలో సెల్ టవర్ నిర్మాణానికి అనుమతి ఇవ్వకూడదని బడంగ్ పేట కార్పొరేషన్ కమిషనర్ పి సరస్వతికి కాలనీవాసులందరూ విజ్ఞప్తి చేస్తూ వినేత్పత్రాన్ని సమర్పించారు. కమిషనర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని కాలనీ వాసులకు తెలిపారు.

సూర్య
www.suryaa.com
గురువారం
3 ఏప్రిల్ 2025

## జర్మనీ యువతిపై అత్యాచార ఘటనను తీవ్రంగా ఖండించిన... బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 02):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ పరిధిలో సోమవారం నాడు అత్యాచారానికి గురి అయిన జర్మనీ యువతిని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి పరామర్శించారు. మేకల శిల్పారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతుందని ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నేరస్తులను కాపాడే కుట్ర పై తీవ్ర విమర్శలు చేశారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం నేరస్తులకు అండగా ఉంటుంది అన్నారు. నిందితులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులపై భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షరాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాదులో జర్మనీ యువతిపై జరిగిన అత్యాచార యతన ఘటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. మిర్పేట్ కార్పొరేటర్ మల్లేష్ మహేశ్వరం కాంటెస్ట్ శాసనసభ్యులు శ్రీరాములు యాదవ్ తో కలిసి బాధితురాలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కేసులు పోలీసు అధికారుల నిర్లక్ష్యం రాజకీయ ఒత్తుల కారణంగా నిందితులను అరెస్టు చేయకపోవడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం నేరస్థులకు స్వర్గధామంగా మారడంతో మహిళలు భయభ్రాంతులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై లైంగిక దాడులు అత్యాచారాల సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉండడం దురదృష్టకరమని ఇటీవల హైదరాబాద్ ఎంఎంటీఎస్ రైల్లో ఒంటరిగా ప్రయాణిస్తున్న యువతిపై లైంగిక దాడి యత్నం పాడి షరీఫ్ లో జర్మనీ యువతిపై ముగ్గురు యువకుల అత్యాచారం బాలీవుడ్ టీవీ నటిపై నగరంలో జరిగిన లైంగిక దాడి నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ పేట్ అంజన్న ఆలయం వద్ద యువతిపై ఆకతాయిల దాడి లాంటి ఘోరమైన ఘటనలు రోజురోజుకు పెరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు నిందితులను అరెస్టు చేయడంలో అప్రమత్తంగా వ్యవహరించడం లేదని శిల్పారెడ్డి ఆరోపించారు. మరొకవైపు అధికార పార్టీ అండతో రాజకీయాల ముసుగులు నేరస్తులు నేడు మహిళల జీవితాలతో ఆటలాడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. జర్మనీ యువతిపై అత్యాచారయత్నం ఘటనలో ముస్లిం వర్గానికి చెందిన నిందితులకు వత్తాసు పలకడం అన్యాయమని తీవ్రంగా స్పందించారు. స్వార్థ రాజకీయాల కోసం నేరస్తులను రక్షించడం బాధ్యతారాహిత్యానికి పరాకాష్ట అని మండిపడ్డారు. మహిళా భద్రతా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను సరియైన విధంగా నిర్వహించడం లేదని ఆరోపించారు. సీ సీ టీవీ నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని రైల్వే బస్టాండ్లలో ప్రత్యేక భద్రత కల్పించాలని అన్నారు.ఇప్పటికైనా జర్మనీ మహిళపై అత్యాచారం కేసులో నిందితులను వెంటనే పట్టుకొని చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని కోరారు. రాష్ట్రంలో మహిళల రక్షణ కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని శిల్పారెడ్డి డిమాండ్ చేశారు. నిందితులను రక్షించేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రలు మానుకోవాలని న్యాయం కోసం బిజెపి పోరాడుతుందని శిల్పా రెడ్డి తేల్చి చెప్పారు.

## కవి రత్న డాక్టర్ రామచంద్రజీకి విశ్వావసు నామ ఉగాది పురస్కారం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 02): బడంగ్పేట్లోని శ్రీ నిలయ టౌన్షిప్ చెందిన డాక్టర్ కవి రామచంద్ర జీ ఉపాధ్యాయునీకి 2025 సం విశ్వావసు ప్రధానం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కు చెందిన తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక తమిళనాడు ఒరిస్సా పాండిచ్చేరి యానాం రాష్ట్రాలలో ఉన్న తెలుగు కవులను వారు తెలుగు భాషా వికాసానికి చేస్తున్న విశేష కృషిని గుర్తించి వారికి విశ్వవసు నామ సంవత్సర ఉగాది పురస్కారాలు ప్రధానం చేస్తున్న కార్యక్రమంలో భాగంగా బాలాపూర్ మండలం బడంగ్పేట్ లోని శ్రీ నిలయ టౌన్షిప్ కు చెందిన కవి రత్న డాక్టర్ రామచంద్ర జీకీ విశ్వవసు నామ సంవత్సర ఉగాది పురస్కారాన్ని ఉగాది పండుగ సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పి ఆర్ ఎస్ ఎస్ ఎన్ మూర్తి మాట్లాడుతూ... సాహితీ వ్యాసాంగంలో వివిధ ప్రక్రియలలో రచనలు చేస్తూ సామాజిక చైతన్యవంతమైన రచనలు చేస్తూ పరోక్షంగా తెలుగు భాషా వికాసానికి కృషి చేస్తున్నందుకు గుర్తింపుగా ఈ ఉగాది పురస్కారాన్ని ఆన్లైన్ వేదికగా ప్రధానం చేసినట్లు తెలిపారు. ఇంకా ఆ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎం నారాయణరావు, సంస్థ కార్యనిర్వాహక ప్రముఖులు డాక్టర్ కీలపర్తి దాలినాయుడు, డాక్టర్ మీసాల చిన్న గౌరీ నాయుడు, డాక్టర్ బి హెచ్ వి రమాదేవి, పి. నవనీత రవీందర్ల సంతకాలతో కూడిన పురస్కార ధ్రువీకరణ జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు బంధువులు స్నేహితులు అభినందనలు మనస్ఫూర్తిగా తెలియజేశారు.

## ప్రతి రేషన్ దుకాణంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి

### బడంగ్పేట్ క్లస్టర్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి రామిడి వీర కర్ణ రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 02):మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అన్ని రేషన్ దుకాణాలలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ప్రదర్శించాలని బడంగ్పేట్ క్లస్టర్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణా రెడ్డి డిమాండ్ చేశారు. బాలాపూర్ మండల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఇంద్రాదేవికి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా రేషన్ డీలర్లు సరుకులు పంపిణీ చేసిన వెంటనే లబ్ధిదారుల పూర్తి వివరాలతో కూడిన రసీదు అందించాల్సిందిగా తాసిల్దార్ ను కోరారు. ఈ రసీదులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటా స్పష్టంగా ఉందని, రసీదు తప్పకుండా ఇవ్వాలని డీలర్లకు సూచన ఇవ్వాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఇటీవల కొన్ని రేషన్ షాప్ లలో రసీదు ఇవ్వకుండా సరుకులు మాత్రం పంపిణీ చేయడం జరుగుతుందని ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న డీలర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రతి లబ్ధిదారులు రేషన్ తీసుకున్నప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. ప్రతి రేషన్ షాప్ లో మోడీ చిత్రపటాన్ని 15 రోజుల్లో ఏర్పాటు చేయాలని ఇది అమలు కాకుంటే బాలాపూర్ మండల కార్యాలయం ఎదుట భారీ నిరసన ప్రదర్శన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు నడికుడ యాదగిరి, పోరెడ్డి




శ్రీనివాసరెడ్డి, మాజీ కార్పొరేటర్ అనిత ప్రభాకర్, గౌర మాదేవి శ్రీనివాస్, గూడెపు ఇంద్రసేన, సీనియర్ నాయకులు జగదీశ్వర రాజు, తీగల సురేందర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, కే. అరవింద్, బంగారు రాహుల్, భరత్ ముదిరాజ్, ఏ. సైదులు, లక్ష్మీనారాయణ, ప్రవీణ్ గౌడ్, యాతం వెంకటేష్, తోట అమరేందర్ రెడ్డి, బంగారు బాలకృష్ణ, మల్లెల మహేందర్, తిరుమలేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేట్ కార్పొరేషన్లోని వివిధ రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ





బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 02): మీర్పేట్ కార్పొరేషన్లోని వివిధ రేషన్ షాప్ నెంబర్లు 662, 663 లో అర్హులైన రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులందరికీ సన్నబియ్యం ప్రజా ప్రతినిధులు చేతుల మీదగా పంపిణీ చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ కార్పొరేషన్లో ఉన్న వివిధ రేషన్ షాపుల్లో మంగళవారం మీర్పేట్ మాజీ సర్పంచ్ పాండు గౌడు మాజీ కార్పొరేటర్లు తోపాటు ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ఇంద్రమ్మ హౌస్ కోఆర్డినేటర్ కె. తిరుపతయ్య పలువురు నాయకులు కలిసి అర్హులైన లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశాలనుసారంగా కార్పొరేషన్ పరిధిలోని 13వ 26వ, 27వ,32వ, 36వ డివిజన్లోనున్న రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్ట్ కార్పొరేటర్ ఆలే శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు కాట్నే పద్మశ్రీ, కాంటెస్ట్ కార్పొరేటర్ ఇంద్రమ్మ కమిటీ కోఆర్డినేటర్ ఎర్రవల్లి అరుణ, కంటెస్ట్ కార్పొరేటర్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సోషల్ మీడియా కన్వీనర్ బావోజు సిద్ధేశ్వర చారి, ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్లో నారాయణ విద్యా సంస్థ విజయకేతనం




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 02):ఎన్ఎస్ఎస్ లో నారాయణ విద్యాసంస్థ జల్ పల్లి బ్రాంచ్ ద్వితీయ స్థానంలో నిలిచింది. అంతర్జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థికి స్కూల్ యాజమాన్యం అభినందించింది. ఈ మేరకు బుధవారం నారాయణ విద్యాసంస్థలు విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి ఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ స్థాయిలో నాసా సంస్థలు స్కూల్ విద్యార్థులకు ప్రపంచవ్యాప్తంగా ప్రాజెక్టులను తయారు చేయుటకు ఒక వేదికను ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగా ప్రపంచ స్థాయిలో వచ్చిన అనేకమైన ప్రాజెక్టులలో జల్ పల్లి నారాయణ విద్యాసంస్థ ద్వితీయ స్థానం కైవసం చేసుకుని అంతర్జాతీయ స్థాయిలో అభినందనలు పొందారు.జల్ పల్లి నారాయణ స్కూల్ లో తొమ్మిదో తరగతి చదువుతున్న నితీష్ సేన్ రానున్న కాలంలో అంతరిక్షంలో కట్టబోయే కాలనీలు, భవిష్యత్ తరాల అంతరిక్ష జీవన విధానం, వైద్యశాలల నిర్మాణం వంటి వాటిపై నిర్మించిన ప్రాజెక్టు ద్వితీయ బహుమతి సాధించి, నాసా నుండి అభినందనలు పొందింది. అంతరిక్షంలో మానవ మనుగడకు కావలసిన అనుకూల పరిస్థితులను ఎలా సమకూర్చుకోవాలని విద్యార్థులు చేసిన సృజనాత్మక ఆవిష్కరణ, వినూత్నానికి దక్కిన ఫలితం ఈ విజయోత్సవం అని అన్నారు. విజేతగా నిలిచిన నితీష్ తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ కోఆర్డినేటర్ సృజన్ రాథోడ్, ఆర్ అండ్ డి హెడ్ శివరంజని, ప్రిన్సిపల్ రవికుమార్, అకాడమిక్ డీన్ హరిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోండి

### ★ఈనెల 14 వరకు పొడిగింపు.. కమిషనర్ సరస్వతి



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 02): రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హులైన అందరూ దరఖాస్తు చేసుకోండి, ఈనెల 14వ తేదీ వరకు పొడిగించినట్లు బడంగ్పేట్ కమిషనర్ సరస్వతి పేర్కొన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కా ంగ్రా ప ంో ష న్ కార్యాలయంలో ప్రజా పాలన సేవా కేంద్రం లో ఏప్రిల్ 14 వ తారీకు వరకు రాజీవ్ యువ వికాస్ పథకానికి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను మున్సిపల్ ప్రజాపాలన కార్యాలయంలో సమర్పించాలని ఆమె సూచించారు. ఇతర వివరాలకు ప్రజా పాలన ఇన్చార్జి ఎస్ మహిపాల్ రెడ్డి (9849235466) ను సంప్రదించాలని కోరారు. దరఖాస్తు చేసుకొనే అర్హులైన వారు దరఖాస్తుదారుని ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదయ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు పాస్ బుక్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, భూమి పాస్ బుక్ డ్రైవింగ్ లైసెన్స్ లు జతపరచి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని కార్పోరేషన్ కార్యాలయంలో అందజేయాలని కమిషనర్ పి సరస్వతి తెలిపారు.